


RNI NO.TELTEL/2010/33275

# ప్రజా కలం

తెలుగు దినపత్రిక

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com



ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
డా॥ బి.ఆర్.అంబేద్కర్
133వ జయంతి
శుభాకాంక్షలు
- ప్రజాకలం టీం



ఆదివారం | 14-04- 2024 సంపుటి: 15 , సంచిక: 12, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


## పార్లమెంట్ ఎన్నికల్లోనూ

# విజయం మనదే

**ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చేది మా పార్టీనే**

**బీఆర్ఎస్ ఉనికి చాటే పరిస్థితి కూడా లేదు : రేవంత్‌రెడ్డి**

**ముఖ్యమంత్రి సమక్షంలో జోరుగా పార్టీలోకి చేరికలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించి అధికారంలోకి రాబోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ కనీసం ఉనికిని చాటుకునే పరిస్థితి కూడా లేదని వ్యాఖ్యానించారు. శనివారం సీఎం సమక్షంలో కాంగ్రెసలోకి ప్రతిపక్ష పార్టీల నుంచి జోరుగా చేరికలు కొనసాగాయి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులైన అన్ని వర్గాల వారు పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని హామీనిచ్చారు. మక్తల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత జలంధర్‌రెడ్డి, ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి పులిమామిడి రాజు వేర్వేరుగా సీఎం సమక్షంలో ఆయన నివాసంలో కాంగ్రెసలో చేరారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జలంధర్‌రెడ్డి పార్టీలో చేరగా.. మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, మెదక్ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో పులిమామిడి రాజు చేరారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి కాంగ్రెసలో చేరారు. సీఎం నివాసంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వీరు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ కూడా సీఎం సమక్షంలో కాంగ్రెసలో చేరారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మిగౌడ్, గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమత గుప్తా కూడా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్

2లో




# కాంగ్రెస్ గెలిచింది

## నెరవేర్చే వరకు వెంటాడి వేటాడతాం

**రాష్ట్రంలో మళ్లీ పదేళ్ల కిందటి పరిస్థితులు - తాగునీటి, కరెంట్ కష్టాలు వచ్చాయి**
**సర్కారుకు చిత్తశుద్ధి, నైపుణ్యం లేకనే.. - హామీలపై కాంగ్రెస్‌ను ప్రజలు నిలదీయాలి**
**తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు - చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):** ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉండాలని, అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతులేని హామీలు, ప్రలోభాలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చడం లేదని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెసకే ఓటువేస్తే.. 'మేము పంగనామాలు పెట్టినా మళ్లీ మాకే ఓటు వేస్తున్నారు' అని వారు అనుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

తరువాయి 2వ పేజీలో...

## ఏపీ సీఎం జగన్‌పై

# రాళ్ల దాడి..



- మేమంతా సిద్ధం బస్సుయాత్రలో ఆగంతకుల దుశ్చర్య
- ఎడమవైపు కనుబొమ్మపై గాయం
- ఖండించిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్
- దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

2లో

# రెండున్నరేళ్లలో డిండిని పూర్తి చేస్తాం

**భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**దేవరకొండ ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):** డిండి ఎత్తిపోతల పథకాన్ని రెండున్న రేళ్లలో పూర్తి చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. నల్గొండ జిల్లా దేవరకొండలోని సాయి శివ గార్డెన్స్‌లో బాలునాయక్ ఆధ్వర్యంలో జరిగిన నియోజ కవర్గ స్థాయి పార్లమెంటరీ సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలోని ఎస్ఎల్‌బీసీ, నక్కలగండితో పాటు పెద్ద మునిగల్, కాసరాజుపల్లి, అక్కంపల్లి, వైజాగ్ కాలనీ, పోగిళ్ల లిఫ్టులను రెండున్నరేళ్లలో పూర్తి చేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. నియోజకవర్గంలోని దళిత గిరిజనులకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా ఉన్నప్పుడు దేవరకొండ నియోజకవర్గానికి 10 వేల ఇండ్లు కేటాయించానని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందన్నారు. బీజేపీకి మోదీ సెంటిమెంట్ తప్ప పాలనలో సామాజిక న్యాయం లేదన్నారు. తెలంగాణకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీని ఏపీకి కేటాయించి తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రఘువీర్‌కు రికార్డు స్థాయి మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీమంత్రి జానారెడ్డి, ఎంపీ క్యాండిడేట్ రఘువీర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ తెలంగాణ..




- 14 సీట్లలో గెలుపే లక్ష్యం
- నేడు రాష్ట్రానికి కేసీ వేణుగోపాల్
- వచ్చే నెలలో ప్రియాంక, రాహుల్
- కదనరంగంలోకి కాంగ్రెస్ పార్టీ



**ప్రజాకలం వార్తకు స్పందన**

### డివిజన్లో అక్రమ వడ్డీ వ్యాపారుల ఇంట్లో

# పోలీసుల సోదాలు

**- నగదు, ప్రామీసారి నోట్స్, చెక్కులు స్వాధీనం**
**- పలువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు**
**- మూడు మండలాల్లో ఒకేసారి సోదాలు**

**మెట్ పల్లి ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి):** మెట్ పల్లి డివిజన్ లోని ఇబ్రహీం పట్నం, మెట్ పల్లి, మల్లాపూర్ మండలాల్లో వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. సీడీ ఫైనాన్స్ (రోజువారీ ఫైనాన్స్) పేరుతో వ్యాపారులు వడ్డీ వసూలు చేస్తూ అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకుని దోచుకుంటున్నారు. కొందరు దీనినే వృత్తిగా చేసుకుని అప్పులు ఇస్తూ దందా నిర్వహిస్తున్నారు. చట్ట పరిధిలో ఇది నేరమైనా యథేచ్ఛగా కొందరు ఈ దందా నిర్వహిస్తున్నారు. అవసరాలకు డబ్బు తీసుకున్న వారు కూడా దందా గురించి బయట వ్యక్తులకు చెప్పకపోవడం, తప్పనిసరి పరిస్థితుల్లో రోజుకు రూ.15 వడ్డీ కూడా చెల్లిస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## పాలేరు

# నా సొంతిల్లు..

**కంటికి రెప్పలా కాపాడుకుంటా..!**

**పాలేరుకు ఇద్దరు పీఏలు... కొత్త చరవాణి**

- రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం
- వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో
- సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు
- అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు
- పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి



**పాలేరు ఏప్రిల్ 13(ప్రజా కలం న్యూస్)** కూసుమంచి : "పాలేరు నా సొంతిల్లు... కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజ కవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది.

తరువాయి 2వ పేజీలో...

# పార్లమెంట్ ఎన్నికల్లోనూ

# విజయం మనదే

మొదటి పేజీ తరువాయి...

మున్షీ కండువా కప్పి కాంగ్రెసలోకి ఆహ్వానించారు. ఇటు బీఆర్ఎసకు చెందిన ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతితో కలిసి కాంగ్రెసలో చేరారు. పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన మహిళలు కాంగ్రెసలో చేరారు. వారికి సీఎం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటు జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో ఫిలింనగర్ బసవతారకంనగర్‌కు చెందిన ముస్లింలు కాంగ్రెసలో చేరారు.

**సీఎంను కలిసిన ఎంఆర్‌పీఎస్ నేతలు...** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, కోర్ కమిటీ సభ్యులు సీఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వారు మీడియాకు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతునిస్తామని సీఎం హామీనిచ్చారని వెల్లడించారు. ఎన్నికల తర్వాత పార్టీలో సముచిత స్థానం, రాజకీయ పదవులు ఇవ్వనున్నట్లు చెప్పారన్నారు.

**దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్..**

బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహానీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సీఎం రేవంత్ కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి ఆయన భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. అంబేద్కర్ 133వ జయంతి (ఏప్రిల్ 14)ని పురస్కరించుకొని సీఎం ఆయనను గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణకు జవజీవాలు పోసిందన్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతోందని వెల్లడించారు.

**ఆస్తులపై కేటీఆర్ లైడిటెక్టర్ పరీక్షకు రావాలి: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు అంటిన ఫోన్ ట్యాపింగ్ బురదను ఇతరులకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పరిపాలన చేశారని ఆరోపించారు. మంత్రుల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని, దీనిపై లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా అంటూ కేటీఆర్ దిగజారుడుగా మాట్లాడుతున్నారని, తమ మంత్రుల ఫోన్లను ట్యాపింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని చెప్పారు. మీ మనుషులు, మీ కుటుంబ సభ్యులపై నమ్మకం లేక ఫోన్ ట్యాపింగ్ చేసిన నీచ సంస్కృతి మీదని, ఇలాంటి సంస్కృతిని రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మీకుటుంబాన్నిప్రజలు ఛీకొడుతున్నారన్నారు.

## ప్రజాకలం వార్తకు స్పందన

### డివిజన్లో అక్రమ వడ్డీ వ్యాపారుల ఇంట్లో

# పోలీసుల సోదాలు







అధిక వడ్డీ వసూలు అనేది నేరం. అధిక వడ్డీ పలు సందర్భాల్లో ప్రాణాల మీద కూడా తెస్తుంది. తప్పనిసరి పరిస్థితిలో కొందరు తమ కుటుంబ అవసరాల కోసం అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. తీర్చే సమయంలో మాత్రం గొడవలు, దాడులు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాల్లో అప్పు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు డివిజన్ లో ఉన్నాయని ప్రజాకలం దిన పత్రిక లో మార్చి 31 న వార్త ప్రచురించిన విషయం విదితమే ఆ కథనానికి స్పందించి మెట్ పల్లి డివిజన్ పరిధిలో అక్రమంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు వ్యాపారుల ఇళ్లల్లో శనివారం పోలీసులు సోదాలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంతో పాటు, మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఒకేసారి సోదాలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు మెట్ పల్లి డివిజన్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో అక్రమ వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించి భారీ మొత్తంలో నగదుతో పాటు, చెక్కులు, ప్రామిసరీ నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలోని చైతన్య నగర్ కు చెందిన ర్యాగల్ల ఏలేశ్వర్ నివాసంలో రూ. 15 లక్షల విలువ గల రెండు ప్రామిసరీ నోట్లు, 18 ఎమ్టీ చెక్కులు, రూ. 8.34 లక్షల విలువ గల మరో ఏడు చెక్కులు, మూడు లక్షల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చైతన్య నగర్ కు చెందిన వేముగంటి భూమేశ్వర్ నివాసంలో రూ. 63 లక్షల విలువగల 10 ప్రామిసరీ నోట్లు, 7 ఎమ్టీ చెక్కులు, రూ. 3 లక్షల విలువ గల మరో చెక్కు, ఒక లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ద్యావనపల్లి రాజారామ్ నివాసంలో రూ. 5.70 లక్షల విలువగల ప్రామిసరీ నోట్లు, ఒక లక్ష రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో గోదూర్ గ్రామానికి చెందిన బండి పురుషోత్తం దగ్గర 17 ప్రామీసరీ నోట్స్ వాటి విలువ రూ. 80,3000, ఎమ్టీ చెక్కు దాని విలువ రూ. 30,000, 23 చిన్న నోట్ బుక్స్, 2 మీడియం నోట్ బుక్స్ మొత్తం విలువ రూ. 8,33,000 అలాగే సత్తక్కపల్లి గ్రామానికి చెందిన ఆరేళ్ల రాజా గౌడ్ వద్ద 18 ప్రామిసరీ నోటులు వాటి విలువ రూ. 36,45,000, 18 చిన్న నోట్ బుక్స్, మీడియం నోట్ బుక్స్ ఒక లాంగ్ నోట్ బుక్ నగదు రూ. 1,69,370, మొత్తం విలువ 38,14,370 సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందిని తెలిపారు. మల్లాపూర్ మండలంలో సోదాలు నిర్వహించినప్పటికీ ఇక్కడ అక్రమ వ్యాపారం నిర్వహించే వారు దొరకలేదు. కాగా మెట్ పల్లి పట్టణంలో కటకం. రమేష్ ఇంట్లో అర్ధరాత్రి సమయం వరకు సోదాలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ సోదాల్లో జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ బి.రవీందర్ కుమార్, మెట్ పల్లి సి ఐ పి. నవీన్, మెట్ పల్లి ఎస్సై ఎం. చిరంజీవి, ఇబ్రహీంపట్నం ఎస్సై ఏ. అనిల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంతులేని హామీలతో

# కాంగ్రెస్ గెలిచింది



మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలంటే ప్రజలు ఓటుతో చురుకు పెట్టాలని సూచించారు. హామీల అమలు కోసం ప్రతిపక్షంగా తాము ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడతామని అన్నారు. శనివారం చేవెళ్లలో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. "ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. గెలిచిన ప్రభుత్వం ప్రజలకు అన్నివిధాలా అండగా ఉంటూ ధీమా కల్పించాలి. వారి ఆత్మవిశ్వాసం, గౌరవం పెంచేదిగా పాలించాలి. కానీ, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు చూస్తే బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి అయిదు నెలలవుతున్నా ఇప్పటివరకు హామీలను నెరవేర్చలేదు. ఒక్క పాలసీనీ అమలు చేయలేదు" అని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కరెంట్, తాగునీరు బ్రహ్మాండంగా ఇచ్చామన్నారు. "కేసీఆర్ పక్కకు పోగానే కరెంట్ ఎందుకు మాయమైంది? దానికి ఏం రోగమొచ్చింది? తాగే నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదు? మీ అసమర్థత వల్ల కాదా? గత ప్రభుత్వం అమలు చేసిన వాటిని కొనసాగించినా సరిపోయేది. వాటిని కూడా నడపలేని అసమర్థ ప్రభుత్వం ఇది" అని కేసీఆర్ ధ్వజమెత్తారు. అధికార పార్టీకి చిత్త శుద్ధి, కార్యాచరణ లేవని, ఉన్న వసతులు, వనరులను వాడుకునే నైపుణ్యం కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణలో పదేళ్ల కిందట ఉన్న పరిస్థితులు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయని, చావు నోట్లో తలపెట్టి సాధించిన రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకు గురి చేస్తున్నాయని, ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**నీటి కోసం ఈ ఇబ్బందులు ఎందుకు?**

తాము 24 గంటలపాటు కరెంట్ ఇచ్చి, అన్ని ప్రాంతాలకు పుష్కలంగా తాగునీరు అందించామని కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు నీటి కోసం, కరెంట్ కోసం ప్రజలు ఇబ్బందులు ఎందుకు పడుతున్నారని ప్రశ్నించారు. దళితబంధు కింద తాము రూ. 10 లక్షలు ఇస్తే.. కాంగ్రెస్ రూ. 12 లక్షలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఒక్క బిడ్డకు కూడా దళిత బంధు, బీసీ బంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పైగా, ఈ పథకాల కింద తమ ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బును కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీజ్ చేసి డబ్బు మొత్తాన్ని వాపస్ తీసుకుందని ఆరోపించారు. దళిత బంధు కింద తాము 1.3 లక్షల మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన డబ్బును వారికి ఇచ్చేవరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం మెడలు వంచేందుకు వారందరినీ తీసుకువచ్చి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. హామీలు అమలు చేస్తారా? లేదా? అని కాంగ్రెస్ నేతలను నిలదీయాలన్నారు. "పోరాటం చేయకుండా ఏమీ రాదు. మీ అందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుంది. మౌనం వహించకుండా సమయం వచ్చినప్పుడు పోరాటం చేయాలి. ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి" అని కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం మెడలు వంచేందుకు ఒక వేటగాడు కావాలని, పదునైన మొనదేలిన అంకుశం, అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ లాంటి నేతలు కావాలని పేర్కొన్నారు.

**బతికి ఉన్నంతకాలం పోరాడతా**

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం, తెంగాణ ప్రయోజనాల కోసం అని కేసీఆర్ అన్నారు. ప్రజలు అధికారం ఇస్తే అన్ని వర్గాల వారినీ పదేళ్లపాటు ఆదుకున్నామని, కోడి తన పిల్లలను రెక్కల కింద పెట్టుకుని కాపాడినట్లు తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని కాపాడిందని తెలిపారు. ఇపుడు తన కళ్లముందే ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, రైతులు గోస పడుతుంటే బాధ కలుగుతోందన్నారు. "నేను బతికి ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తాను తప్ప.. నోరు మూసుకుని కూర్చోను. రాష్ట్ర పభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ధాన్యం వచ్చింది.. అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి. ధాన్యం తడిసినా.. గింజ లేకుండా కొనాలి. రైతులకు న్యాయం చేయాలి" అని అన్నారు. బీసీలకు దమ్ము, పౌరుషం ఉంటే కాసానిని గెలిపించి చూపించాలని ఒక పెద్ద మనిషి అన్నారని, బలహీనవర్గాల వారు ఈ సవాల్‌ను స్వీకరించి బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. చేవెళ్లలో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డిపై కేసీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ పుణ్యాన గెలిచిన రంజిత్‌రెడ్డికి తాము ఏం తక్కువ చేశామని ప్రశ్నించారు. "ఇక్కడ బీజేపీ, కాంగ్రెసల తరఫున పోటీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులూ ఎవరికీ తెలిసినవారు కాదు. మా పార్టీ నుంచే ఎంపీలయ్యారు. రంజిత్‌రెడ్డి ఏ కారణంతో బీఆర్ఎస్ నుంచి పోయాడు?" అని ప్రశ్నించారు. ఇలాంటి వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పి దెబ్బకొట్టాలన్నారు.

**రియల్ ఎస్టేట్ ఎందుకు పతనమైంది?**

కాంగ్రెస్ ఇచ్చిన 420 వాగ్దానాలు ఏమయ్యాయని కేసీఆర్ నిలదీశారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న స్కూటీలు ఇవ్వడం లేదు కానీ.. రాష్ట్రంలో లూటీలు మాత్రం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ సహా రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లో గతంలో భూముల ధరలు ఎలా ఉండేవి? ఇపుడు ఎక్కడ ఉన్నాయని, రియల్ ఎస్టేట్ ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. దీని వెనుక బ్రోకర్లు, జోకర్లు ఎవరున్నారని, రియల్ ఎస్టేట్ పర్మిషన్లు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. లక్షల మంది పిల్లలు బతికే రియల్ ఎస్టేట్ నాశనమైందని, ఇంకా ఇలాగే చూస్తూ కూర్చుందామా? ప్రభుత్వానికి బుద్ధి చెబుదామా? అని ప్రశ్నించారు. బీజేపీ భావోద్వేగాలు పెంచడం తప్ప.. ప్రజలకు ఏ మేలూ చేయలేదని కేసీఆర్ అన్నారు. మోదీ హయాంలో పెట్రోల్ ధరలు పెంచడం తప్ప.. ఏ వర్గానికీ మేలు చేయలేదని విమర్శించారు. బీజేపీ వల్ల తెలంగాణకు ఒక్క మంచి పని జరగలేదన్నారు. "అయితే మోడీ.. లేదంటే ఈడీ. ఇదేనా బీజేపీ రాజకీయం? దండం పెట్టి చెబుతున్నా.. బీజేపీ భావోద్వేగాలు పెంచితే మతం మత్తులో పడి వారికి ఓటేస్తే తరువాత మనం పిచ్చిలేసి పోతాం తప్ప.. మనకు ఉద్యోగాలు రావు.' అని కేసీఆర్ చెప్పారు. మోటార్లకు మీటర్లు పెట్టమన్న బీజేపీని ఎన్నికల్లో నేలకేసి కొట్టాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు కేసీఆర్ నివాళులర్పించారు. తెలంగాణ ఏర్పాటు అంబేద్కర్ పుణ్యమేనని, ఆయన రచించిన రాజ్యాంగం స్ఫూర్తితోనే రాష్ట్రం సాధించామని చెప్పారు.

# ఏపీ సీఎం జగన్‌పై రాళ్ల దాడి..

## - మేమంతా సిద్ధం బస్సుయాత్రలో అగంతకుల దుశ్చర్య

### - ఎడమవైపు కనుబొమ్మపై గాయం - ఖండించిన బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్

### - దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



విజయవాడ : 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో చురుగ్గా పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాళ్లదాడికి తెగబడ్డారు. విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతంలో దాభాకొట్ల సెంటర్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సీఎం జగన్‌కు ఎడమ కంటి పైభాగంలో గాయమైంది. రాయి దెబ్బకు 'వై' ఆకారంలో కనుబొమ్మపైన శరీరం చిట్లిపోయింది. జగన్‌తోపాటు ఆయన పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి సైతం గాయపడ్డారు. దుండగులు గుల్లేరుతో గురి తప్పకుండా కొట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. బస్సు పైనుంచి జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. గాయం తగిలిన వెంటనే బస్సులోని వైద్య సిబ్బంది జగన్‌కు ప్రథమ చికిత్స చేశారు. జగన్‌పై రాళ్లదాడి జరిగిందని తెలిసిన వెంటనే వైసీపీ శ్రేణులు విజయవాడలో ఎక్కడికక్కడే ఆందోళనలు చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విజయవాడ సిటీలోకి 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర రావడంతో జగన్‌ను చూసేందుకు జనం పోటెత్తారు. అప్రతిహతంగా కొనసాగుతున్న బస్సుయాత్రను, భారీగా వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేకనే టీడీపీ వర్గాలు ఈ దాడికి పాల్పడ్డాయని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై ఏపీ ఇంటెలిజెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. దాడి జరిగిన ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరించిన వారి గురించి ఆరా తీస్తున్నారు. రాళ్ల దాడి జరిగినప్పటికీ.. ప్రాథమిక చికిత్స అనంతరం జగన్ తన బస్సుయాత్రను కొనసాగించారు.

**బాధ్యులను వెంటనే శిక్షించాలి..**

ఏపీ సీఎం జగన్‌పై జరిగిన దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ఖండించారు. 'జగన్ అన్నా జాగ్రత్తలు తీసుకోండి. మీరు సురక్షితంగా ఉన్నారు సంతోషం. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదు. ఎన్నికల సంఘం ద్వారా కఠినమైన చర్యలు చేపట్టాలని నేను ఆశిస్తున్నాను' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇది హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ.. జగన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సైతం జగన్‌పై దాడిని ఖండించారు. రాజకీయ విభేదాలు ఎప్పుడూ హింసాత్మకంగా మారకూడదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు సభ్యత, పరస్పర గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. జగన్ సోదరి, ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందిస్తూ.. రాళ్ల దాడిలో జగన్ గాయపడటం బాధాకరం, దురదృష్టకరమని అన్నారు. ఈ హింసను ప్రతి ప్రజాస్వామిక వాది ఖండించాలని కోరారు.

# ఆపరేషన్ తెలంగాణ..

## 14 సీట్లలో గెలుపే లక్ష్యం - నేడు రాష్ట్రానికి కేసీ వేణుగోపాల్

## వచ్చే నెలలో ప్రియాంక, రాహుల్ - కదనరంగంలోకి కాంగ్రెస్ పార్టీ

హైదరాబాద్: తెలంగాణలో 14 ఎంపీ సీట్లలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలకు పదును పెడుతోంది. ఇందుకోసం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదివారం హైదరాబాద్ కు వస్తున్నారు. శంషాబాద్ నోవాటెల్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో కేసీ సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు కూడా పాల్గొననున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వేణుగోపాల్ స్థానిక నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితిని సునీల్ కనుగోలు సమావేశంలో వివరిస్తారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఖమ్మం, హైదరాబాద్ మినహా అన్ని సీట్లకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఈ సమావేశంలో ఖమ్మం సీటుపైనా పీటముడి వీడుతుందని తెలుస్తోంది. మిగతా స్థానాల్లో ఉన్న ప్రతిబంధకాలు ఏంటి? వాటిని ఎలా అధిగమించాలనే అంశాలపైనే ప్రధానంగా చర్చిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**వచ్చే నెలలో రాహుల్, ప్రియాంక**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ సారి ఎక్కువ లోక్ సభ సీట్లలో పాగా వేయాలనుకుంటోంది. ఇందులో భాగంగా ఇక్కడ పార్టీ అగ్రనేతలు భారీ సభలు నిర్వహిస్తున్నారు. ఇటీవల తుక్కుగూడలో జరిగిన సభకు పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరై మ్యానిఫేస్టో తెలుగు ప్రతిని విడుదల చేసిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో నల్లగొండ, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో రెండు భారీ సభల నిర్వహణకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని మిర్యాలగూడలో, భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని చౌటుప్పల్ లో ఒకే రోజు జరిగే ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరవుతారని సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు.



రాహుల్ గాంధీ సైతం రాష్ట్రంలో ప్రచారానికి రానున్నారు. దీనికితోడు ఏఐసీసీకి చెందిన ముఖ్యనేతలు ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఇప్పటికే మంత్రులు తమకు కేటాయించిన లోక్ సభ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పెద్దపల్లి సెగ్మెంట్లో మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సన్నాహాక సమావేశాలు జరుగుతున్నాయి.

**సమీక్షలు, పర్యటనల్లో సీఎం బిజీ**

పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బిజీగా మారిపోయారు. పార్లమెంటరీ నియోజకవర్గాల సమీక్షలు నిర్వహించడం.. కీలక నేతల ఇండ్లకు వెళ్లి దిశానిర్దేశం చేయడంలో బిజీగా మారారు. అదే సమయంలో జాయినింగ్స్ పైనా దృష్టి పెట్టారు. ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాల్లో కీలక నేతలకు తన నివాసంలో కండువాలు కప్పుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి దోహదపడాలని సూచిస్తున్నారు. అంతర్గత సమస్యలపైనా దృష్టి సారిస్తూ కలిసి పనిచేసేలా ఒక్కతాటిపైకి తెస్తున్నారు. ఏది ఏమైనా భారీ మెజార్టీలో 14 సీట్లతో విజయం సాధించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తూ కార్యాచరణలో పెడుతుండటం విశేషం.

# పాలేరు నా సొంతిల్లు..

మొదటి పేజీ తరువాయి...

పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు. ఆ వివరాలు మంత్రి మాటల్లోనే. పాలేరు ప్రజల ఆశీస్సులు. దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను. అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన నోముల మహేందర్

గజ్వేల్: 13 ఏప్రిల్ 2024 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో వైశ్య భవనం వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణానికి శనివారం ఆర్యవైశ్య యువ నాయకులు నోముల మహేందర్ ఆధ్వర్యంలో 1,18,116 రూపాయలు విరాళం అందజేశారు. ఈ



సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నిర్మాణానికి విరాళం అందజేసిన నోముల మహేందర్ దంపతులను అభినందించారు యువ వ్యాపారవేత్త గా గుర్తింపు పొంది అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి దాతల సహకారంతో కొనసాగిస్తూ మంచి పేరు తెచ్చుకున్న నోముల మహేందర్ అభినందనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య చాట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ నరేష్ ,నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకారం, కైలాస ప్రభాకర్, ఎన్ సీ సంతోష్, కొత్త గోవర్ధన్, దొంతుల సత్యనారాయణ, అత్తెల్లి శ్రీనివాస్, సూర ఆంజనేయులు, నాగేంద్రం, దూబకుంట ప్రభాకర్, ఉప్పల కృష్ణమూర్తి, సిద్దిపేట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రశంస పత్రాలు అందుకున్న తడపాకల్ విద్యార్థులు.

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 14

బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తడపాకల్ పాఠశాల విద్యార్థులు కెనడా దేశం కేంద్రముగా తెలుగు తల్లి మరియు గడుగ్గాయి పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఊ కొడతారా




బుజ్జాయిల కథలు అనే అంశంపై గత వారం నిర్వహించిన అంతర్జాల వేదికలో పదిహేను దేశాల నుండి నూటయాభై మంది విద్యార్థులు పాల్గొనగా తడపాకల్ పాఠశాల విద్యార్థులు అక్షయ,వైష్ణవి,రిషిత, హారిణి, రింశా,సుశాంత్, అయాన్, వరుణ్, విజ్ఞాశ్రీ పాల్గొని చక్కని కథలు వినిపించి అందరినీ అలరించి తమ ప్రతభను చాటుకున్న వీరికి కార్యక్రమ నిర్వాహకులైన కెనడా లక్ష్మీ రాయవరపు,శోభ వేదాంతం విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారని తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలియజేశారు.

ఈ సందర్భంగా అంతర్జాతీయంగా తడపాకల పాఠశాలకు చక్కని పేరును తీసుకువచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావిద్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్,కృష్ణ ప్రసాద్, రాములు, నాగప్ప,రవి,నరేందర్,గంగాధర్, సుజాత, విజయ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు

గజ్వేల్ నియోజకవర్గం:13 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు దాసరి రాజు సతీమణి దాసరి సంపూర్ణ కుటుంబాన్ని పరామర్శించి ఒదార్చిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆదుకుంటది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఏం.నర్సింలు, ఎస్ సి సెల్ గ్రామ అధ్యక్షులు కిషన్, సీనియర్ నాయకులు ముస్త్యాల మల్లయ్య, ఏం.యాదగిరి, సి హెచ్.రమేష్, వి.మల్లికార్జున్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు 133వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

# బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతమే దేశానికి దిశా నిర్దేశం




హైదరాబాద్, దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 13.

భారతదేశంలో మనుష లందరూ సమానమేనని కుల మత జాతి వర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించి నప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని జర్నలిస్ట్ పుట్ట రాజు అన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దిశా నిర్దేశంతోనే ఈ దేశ పరిపాలన నడవడిక కొనసాగుతుంది. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు. దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సమానత్వం కల్పించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల, మత ధనిక, పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు.ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజు పూలమాలలు వేసి చేతులు దులుపుకోవడం కాదని ఆయన ఆశయాలను, ఆలోచన విధానాన్ని కొనసాగించినప్పుడే అంబేద్కర్ వారసులు అవుతారు. రాబోయే రోజులలో నూటికి 85 శాతం ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలందరూ ఒక తాటిపైకి వచ్చి రాజ్యాధికారాన్ని సాధించు కోవాలి.

### పోరాడితేనే హక్కులను సాధించుకోగలం

సంస్కృతిక విప్లవంతోనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధించుకోవాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితవే త్యాగాలతో కూడుకున్నదని, ఆయన జీవితమే ఒక పోరాటం. చదువు, సాంస్కృతిక విధానాలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయి. పరి పాలన నడపాలన్న, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛను రూపొందించడం గొప్పవిషయం. మహిళల హక్కులను సాధించడం కోసం అంబేద్కర్ తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. పోరాడితేనే దళిత బహుజనుల హక్కులను సాధించుకోగలరు. బానిసలుగ బతకడం కంటే తిరుగుబాటు చేసి హక్కులు సాధించుకోవాలని అంబేద్కర్ సూచించారు. అంబేద్కర్ అందించిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి తప్ప అమ్ముకోరాదు, గుంజుకుంటున్నారని ఆరోపించారు. మనుధర్మ శాస్త్రాన్ని మంటగలిపి భారత రాజ్యాంగాన్ని ఆచరిస్తూ ముందుకు సాగితేనే హక్కులు సాధించుకోగలరు. భారతదేశంలో ఉన్న ప్రతి కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని దానికి అర్హుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రవే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలి నప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సగటు మనిషి వ్యక్తి కోణంలో నుండి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం, భారత బ్యాంకింగ్ చరిత్ర పుస్తకం రాసి హిల్టన్ యంగ్ కమిషన్ రాయల్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935న ఆర్బీఐ ఏర్పడింది. అప్పుడు అంబేద్కర్ లేకుంటే ఆర్బీఐ లేదు.అందుకే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించి ఆయన ఈ దేశానికి చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు తెలియజేయాలి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, హేతుబద్ధమైన సత్యాన్ని ప్రబోధించే విలు వలు గల సమసమాజం ఏర్పడాలంటే గౌతమ బుద్ధుడు సూచించిన బౌద్ధం ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి అంబేద్కర్ బౌద్ధాన్ని ఆచరించాడు. గౌతమ బుద్ధుడు మతం అనేది శాస్త్రానికి మార్పుకు అనుగుణంగా ఉండాలి. నీతిని ప్రబోధించేదిగా ఉండా లి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రా తృత్వం అనే మానవీయ విలువలు కలిగినదిగా ఉండాలన్నారు. హేతువుకు బద్ధమై ఉండాలి.సమత, కరుణ, ప్రజ్ఞను ప్రబోధిం చేది బౌద్ధమే. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధం స్వీకరించాడు. ప్రపంచాన్ని ప్రభావితం చేసే మతాలు క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం. మిగతా మతాలు మోక్షదాతలు ఉన్నారని ప్రబోధించాయి. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం మాత్రం మార్గదాతనే కానీ మోక్షదాతను కాదని ప్రబోధించింది. తాను ప్రబోధించింది గుడ్డిగా నమ్మ కుండా పరీక్షించుకొని ఆచరించాలని ప్రబోధించారు. సత్యాన్ని సత్యంగాను, అసత్యాన్ని అసత్యంగా తెలుసు కోమ న్నారు. సమాజాన్ని ఐక్యంగా ఉంచ డానికి ఒక నైతిక భావనగా మతం ఎంతో అవసరం అని బౌద్ధం భావిం చింది. అందుకే దానికి దోహదం చేసే బౌద్ధాన్ని స్వీకరించారు అంబేద్కర్. గౌతమ బుద్ధుని మార్గంలో నేటి సమాజం నడవాలని అంబేద్కర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు విగ్రహాలకు ఫోటోలకు దండలు వేయడం కాదు ఆయన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడు ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పుట్ట రాజు సూచించారు.



రాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు

# బిజెపి వరంగల్ కు చేసిందేమీ లేదు

- ఆరూరి వ్యక్తిగత విమర్శలు ఆయన అవివేకానికి నిదర్శనం
- కాంగ్రెస్ తోనే వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి
- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం
- బిఆర్ఎస్, బిజెపి నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు
- పరకాల ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి




హన్మకొండ ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

బిజెపి బిఆర్ఎస్ వరంగల్ కు చేసింది ఏమీ లేదని పరకాల ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.వరంగల్ హంటర్ రోడ్ లోని ఢీ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సన్నాహాక సమావేశంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. బిజెపి పార్టీ దేశంలో కులమతాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో 10 ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాసిరకం ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసి నేడు రైతుల దగ్గరికి వెళ్లి మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని అన్నారు. అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో సీటు కేటాయించిన ఏఐసీసీ, టీపీసిసి కి ధన్యవాదాలు తెలిపారు. వరంగల్లో పొట్టి వరంగల్ లో పెరిగి వరంగల్ లో ఉద్యోగం చేసిన తనను స్థానికురాలు కాదు అనడం ఏందని ప్రశ్నించారు. ఆరూరి రమేష్ లాగా భూ కబ్జాలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పేదవారి భూములు లాక్కోవడం తనకు తెలియదన్నారు. చెప్పుకోవడానికి ఏం లేకనే తనపై ఆరూరి రమేష్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని వాపోయారు. తను గత ఎనిమిది సంవత్సరాలుగా కడియం ఫౌండేషన్ ద్వారా పేద వర్గాలకు సేవ చేస్తూ ప్రజల్లో ఉన్నాను సేవ్ అంటే తెలియని ఆరూరి రమేష్ కుల మతాల ప్రస్తావన తీస్తూ తప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలు డివిజన్ల నుండి వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భార్య సంసారానికి రావడం లేదు సార్

## టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్చల్

మెదక్ ఏప్రిల్ 13(ప్రజాకలం ప్రతినిధి)మెదక్ పట్టణంలో ఓ వ్యక్తి సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేవీ సింగ్ అనే వ్యక్తి తన భార్య సంసారానికి రావడం లేదని శనివారం టవర్ ఎక్కి హల్చల్ చేశాడు.టవర్ పైన ఉన్న హైటెన్షన్ వైర్లు ఒక్క సారిగా ఒకదానికి ఒకటి దగిలి మెరుపులు రావడం జరిగింది.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని అతనికి సర్దిచెప్పి కిందకి దింపారు.విద్యుత్ తీగలు తగలడంతో అతని కాలికి తీవ్ర గాయం కావడంతో పోలీసులు స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# ఉద్యమాల గడ్డ దుబ్బాక పార్లమెంటు ఎన్నికల్లో దుబ్బాక సత్తా చాటాలి

### మాయ మాటల రఘునందన్ కు బుద్ది చెప్పాలి

### 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 13.

ఉద్యమాల గడ్డ దుబ్బాకలో మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డికి ఘన విజయం అందిద్దామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుండి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్ రావుల అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలోనే కేసీఆర్, హరీశ్ రావులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మెదక్ ఉప ఎన్నికలు మనకు అత్యంత ప్రతిష్టాత్మకమన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థికి ఆపార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు.



మాయ మాటలు చెప్పే రఘునందన్ ను రెండు సార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందన్నారు. యువతకు అండగా ఉంటామన్నారు. ఎడ్లు, నాగలి ఇస్తామని మోసం చెయ్యలే, మాట తప్పెటోన్ని కాదు. ప్రభాకర్ రెడ్డితో కలిసి జోడెడ్లలా పనిచేస్తాం. మెదక్ ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డి ఎడ్ల బండి ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని దోఖా చెయ్యలేదని, గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి అండగా ఉంటానని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి.వెంకట్రామరెడ్డి హామీ ఇచ్చారు. దుబ్బాక గడ్డ అంటే ఉద్యమాల గడ్డ అని, ఇక్కడ నరనరాన తెలంగాణ రక్తం ఉరుకలెత్తుతుందన్నారు. ఆశీర్వదిస్తే దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డితో కలిసి దుబ్బాక అభివృద్ధికి జోడెడ్లలా పనిచేస్తానన్నారు. సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాకను అభివృద్ధిలో ధీటుగా మలుస్తామన్నారు. రెండు మార్లు ఎంపీగా, ఒక సారి ఎమ్మెల్యేగా ప్రభాకర్ రెడ్డికి ఘన విజయం అందించిన దుబ్బాక ఓటర్లు తనకు సైతం ఆశీస్సులు అందించాలన్నారు. ఏడున్నర ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా మీలో ఒకడిగా పనిచేశానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, నాటి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో దేశంలోనే సిద్దిపేట జిల్లాను టాప్ 10లో నిలపడం జరిగిందన్నారు. ట్రస్టు ద్వారా దుబ్బాక యువతకు కోచింగ్, వృత్తి నైపుణ్య శిక్షణ అందించి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిలువ నీడనవుతానన్నారు. ఒక ఉద్యోగిగా కుటుంబానికి ఉద్యోగ అవసరం ఎలా ఉంటుందో తెలుసన్నారు. నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులకు, నిరుపేదలకు కేవలం ఒక్క రూపాయితో సేవలు అందిస్తామన్నారు. ఇంటింటికి ఒక కేసీఆర్ లా పనిచేసి ఘన విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు మనోహర రావు, రొట్టె రాజమౌళి పంతులు, నమిలే భాస్కరా చారి, కత్తి కార్తీక, యూత్ నాయకులు సురేష్ గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్ రెడ్డి, ఖలీల్, రాజేందర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

## -నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి - ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 13, ప్రజా కలం ప్రతినిధి:**

మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలాజీనగర్ డివిజన్‌లో శనివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూకట్‌పల్లి




నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందామని అన్నారు. వేల కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారని, శాంతిభద్రతల విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జ్ సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, పాతూరి గోపి, పవన్, డాక్టర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంసాగర్ పెద్దమ్మతల్లిని దర్శించుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెఋకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 13.

రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడి ప్రథమ వార్షికోత్సవానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెఋకు శ్రీనివాస్ రెడ్డి, చెఋకు విజయలక్ష్మి, మామిడి మోహన్ రెడ్డి శనివారం రోజున పెద్దమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంసాగర్ గ్రామంలోని పెద్దమ్మతల్లిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.



రాబోయే ఎన్నికలలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును లక్ష భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెఋకు విజయ్ రెడ్డి (అమర్), రాయపోల్ మండల అధికార ప్రతినిధి చుంచునకోట కృష్ణ గౌడ్, రాంసాగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జెగోల్ల సురేష్, ఉపాధ్యక్షుడు కొండారి స్వామి, అంకిరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, గొల్ల రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, ప్రభు, మాజీ సర్పంచ్ పోశయ్య, మైపాల్, కృష్ణ, రఘుపతి, కొంత్తం నాగరాజు, దుర్గయ్య, మీద్దెల రాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలకు కొందడ రామాలయం ముస్తాబు

గజ్వేల్ నియోజకవర్గం: 13 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో కోదండ రామాలయం శ్రీరామ నవమి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతుంది. శనివారం ఆలయం వద్ద ఏర్పాట్లు పరిశీలించిన కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్ రెడ్డి మాట్లాడుతూ పురాతన దేవాలయం శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ నెల 17న కోదండ రామాలయం ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సీతారాముల కృపాకటాక్షాలు పొందాలని కోరుకుంటూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలకు గజ్వేల్, ములుగు చుట్టుపక్కల గ్రామాలతో పాటు హొసుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని మరో భద్రాద్రి గా పేరుగాంచిన శ్రీ కోదండ రామస్వామి ఆలయం ఎంతో మహిమాన్వితం కలదని కోరిన కోరికలు నెరవేర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతుందని ప్రతి ఒక్కరూ ఆలయాన్ని దర్శించుకుని సీతారాముల అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు పురాణం సుదర్శన్, సంతోష్ కుమార్, గ్రామస్థులు ధార వెంకటేష్, మోహన్, సాయికుమార్, చింటూ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరం

## -ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



హనుమకొండ ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు శనివారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన 25పైగా ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించడంతో పాటు వాహనదారులకు భారీ మొత్తం లో జరిమానాలు విధించారు. ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని.. అలాగే తమ మెకానిక్కులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని ఏసిపి అన్నారు. ఈ కార్యక్రమములో హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు షుకూర్ పాషా, శ్రీధర్ నాగబాబు,ట్రాఫిక్ ఎస్.ఐలు యుగేందర్, ఉమాకాంత్, సూర్యనారాయణ మరియు ఆర్ఎస్ఐలు పూర్ణచందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, భాను ప్రకాష్, నాగరాజు,రమేష్, మనోజ్ మరియు వేణు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం..

## -హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, కమలాపూర్ మండలం అంబాల,కమలాపూర్ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల తనిఖీ కేంద్రా నిర్వహకులు,స్థానిక రైతులతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏ రోజు నుండి ధాన్యం వస్తుంది.. ఎంత కొనుగోలు చేశారు.. ధాన్యంలో తేమశాతం ఎంత ఉంటుంది.. ఎంతమంది రైతులు ధాన్యం ఆరబోశారు.. ఏ ఏ రకం ధాన్యం వస్తుంది.. ధాన్యం శుభ్రపరిచే యంత్రం (ప్యాడీ క్లీనర్ )ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందా.. కొనుగోలు చేసే ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన ఏ ఏ మిల్లులకు తరలిస్తున్నారు.. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నమోదు చేస్తున్న విషయంపై.. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు ఉన్నాయా.. ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిధిలో ఎంత ధాన్యం వస్తుందని అంచనా వివరాలు..ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకానికి సంబంధించిన ఏర్పాట్లు..తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకాలు కొనసాగుతుండగా వాటిని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద దాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు. పది రోజుల క్రితమే జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా 150 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా మొత్తం సీజన్ కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోళ్ళను వెంటనే ప్రారంభించాలని, తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని, ధాన్యం నాణ్యంగా ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే అధికారులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుభ్రపరిచే యంత్రం ( ప్యాడి క్లీనర్ )అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం శుభ్రపరిచే యంత్రంతో ధాన్యాన్ని శుభ్రం చేయించాలన్నారు. ధాన్యంలో తేమ,తాలుశాతం లేకుండా రైతులు చూసుకోవాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నమోదు చేసి రైతులకు పేమెంట్ అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మహేందర్, అగ్రికల్చర్ ఎడి దామోదర్ రెడ్డి, తహసిల్దార్లు చల్ల ప్రసాద్, మాధవి, సివిల్ సప్లై డీటీ కృష్ణ, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కాలేజీలో పుస్తకావిష్కరణ

**హనుమకొండ ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి**

హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యా సంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో పనిచేయుచున్న డాక్టర్ బి ఎస్ శరవణభవ మరియు డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు చే రచించబడిన టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ అనే పుస్తకావిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి చంద్రశేఖర్ సూపర్ ఇంటెండెంట్ ఎంజీఎం హాస్పిటల్ వరంగల్, గౌరవ అతిథులుగా ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, శ్రీదేవి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి మమతా రెడ్డి గారు ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ మానస సౌమ్య గారు ప్రొఫెసర్ గాద సమ్మయ్య డీన్ యుసిపిఎస్సి కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై నరసింహారెడ్డి గారు డాక్టర్ చందుపట్ల దేవేందర్ రెడ్డి గారు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వాగ్దేవి విద్యాసంస్థలు డాక్టర్ సిహెచ్ వాహినీ దేవి అకాడమిక్ డైరెక్టర్ వాగ్దేవి కళాశాలలు ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి గారు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి గారు పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. మొదట ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి అతిథులు అందరిచే జ్యోతి ప్రజ్వలన గావించి అతిథులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించినారు. సభను ఉద్దేశించి ప్రసంగించినారు. ముఖ్య అతిథి డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ పుస్తక ఆవిష్కరణ అనేది చాలా కష్టంతో జ్ఞానంతో కూడు కున్నదని కొందరికే సాధ్యమవుతుందని డాక్టర్ బి ఎస్ శరవణ భవ మరియు డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు రచించిన టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్ పుస్తకం మెడికల్, ఫార్మసీ ఇంకా ఎన్నో రంగాల వారికి ఉపయోగకరంగా ఉన్నదని దీనివల్ల వచ్చిన జ్ఞానాన్ని విద్యార్థినీ విద్యార్థులు ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉపయోగించుకోవాలని కొనియాడినారు. డాక్టర్ మమతారెడ్డి డాక్టర్ మానస సౌమ్య డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం భద్రకాళి శేషు, శ్రీదేవి , ప్రొఫెసర్ వాసుదేవ మూర్తి, ప్రొఫెసర్ జె వెంకటేశ్వరరావు గారు ప్రిన్సిపల్ తాళ్ల పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ శరవణ భవను వెంకటేశ్వర్లు ను అభినందించారు. వరంగల్ ప్రముఖ ఫార్మసీ కళాశాలల ప్రధానాచార్యులు డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ ఎన్ రఘునందన్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ కమల్ యాదవ్, డాక్టర్ బొమ్మ రమేష్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బాబురావు, డాక్టర్ ఎ శేషాచలం ప్రిన్సిపల్ వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, డాక్టర్ సంపత్ రెడ్డి ప్రిన్సిపల్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ, మరియు హెచ్ఓడీలు డాక్టర్ వైస్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రెడ్డి సునీల్, డాక్టర్ జి హేమలత, డాక్టర్ డి కుమార్ స్వామి, డాక్టర్ పి గిరిజ, డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ మహేష్, డాక్టర్ ఏ. మకరంద, వి రశ్మిత, రాగిణి, శ్రీలేఖ, టి రజని, కే శరణ్య, భవాని, ఎం. మాధవి, ఎం.శృతి, సుమలత, విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని శరవణభవను మరియు ఈ వెంకటేశ్వర్లను అభినందించినారు. కళాశాల యాజమాన్యం డాక్టర్ శ్రీ దేవేందర్ రెడ్డి గారు మరియు డాక్టర్ వాహిని దేవి గారు శరవణ భవను వెంకటేశ్వర్లను అభినందిస్తూ ఇంకా ఎన్నో ఇలాంటివి సాధించాలని ప్రశంసించినారు.




# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ప్రావీణ్య క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ




ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు.అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, సహాయ అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి,హన్మకొండ, వరంగల్ జిల్లాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాల చోరికి పాల్పడుతున్న మైనర్ దొంగ అరెస్ట్

హనుమకొండ ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి

ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడుతున్న మైనర్ దొంగను సిసిఎస్ మరియు మట్టేవాడ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేసారు. దొంగ నుండి పోలీసులు మూడు లక్షల రూపాయల విలువ గల నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ ఏసీపీ నాందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ హనుమకొండ నగరానికి చెందిన మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించుకునే లక్ష్యంతో ద్విచక్ర వాహన చోరీలకు సిద్ధపడ్డాడు. తాళం వేసి పార్కింగ్ లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. ఇందులో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో



మూడు చోరీలు, మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక చోరీకి పాల్పడ్డాడు. ఈ ఈ వాహన చోరీల పేపర్ మతమైన పోలీసులు తమకు అందుబాటులో ఉన్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితుడిని గుర్తించారు. సిసిఎస్ మరియు మట్టెవాడ పోలీసులు పోతన జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న నిండితుడుని పోలీసులు తనిఖీ చేసి విచారించగా ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లుగా అంగీకరించడంతో పోలీసులు నిందితుడి ఇంటి మరో మూడు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. మైనర్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిసిస్, మాట్టేవాడ ఇన్స్ స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, సిసిఎస్ ఎస్. ఐ సంపత్, ఐ. డి అసిస్టెంట్ సల్మాన్ పాషా, సిసి ఎస్ హెడ్ కానిస్టేబుళ్ళు మున్నా, వేణుగోపాల్,రవి, కానిస్టేబుళ్లు రాములు, చంద్రశేఖర్ లను ఏసీపీ నందిరామ్ నాయక్ అభినందించారు.

## గజ్వేల్ నుండి భద్రాచలం బయలుదేరిన గోటి తలంబ్రాలు

గజ్వేల్: 13 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

శ్రీరామనవమి నాడు భద్రాచలంలో కన్నుల పండుగగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి గజ్వేల్ నుండి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలను లక్షల మంది భక్తులచే పూర్తి చేయించి శనివారం నాడు అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భద్రాచల దేవస్థానానికి బయల్దేరారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ 150 కిలోల గోటి తలంబ్రాలకు శ్రీకారం చుట్టి లక్ష మంది భక్తులే లక్ష్యంగా ప్రతి భక్తునిలో రామభక్తిని మేల్కొలిపి గోటి తలంబ్రాలలో పాలు పంచుకునేలా చేశామన్నారు. సోమవారం నాడు భద్రాచల దేవస్థానం అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.



# గంగనాల రైతులకు సాగునీటి కష్టాలు

## శ్రమదానం తో పంటల రక్షణ కు శ్రమదానం - నీరు అందకపోతే పంటచేతికీ రావటం కష్టమే



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి )జలకళ సంతరించుకున్నగంగనాల ప్రాజెక్టు కళతప్పిన నేడు వెల వెల బోతుంది కాగ గోదావరి జలాలతో బీడు భూముల ను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి)ని నిర్మించారు.ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరుగ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయభూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండుకుండలా తొణికిస లాడుతూ ఆయ కట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టు ప్రసిద్ధిగాంచింది. అయితే మూడు, నాలుగేండ్లుగా వర్షపాతం ఎక్కువ గా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నిరు పొయి గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ లో మంచి పంటలు పండగా రైతు లు అనదోత్సవం లో ఉండగా రభి లో గంగ నాల ప్రాజెక్టు వెల వెల బోవటం తో రైతులు తీవ్ర ఆదోళనలో మునిగారు. దింతో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 సంఘం లకు చెందిన సభ్యులు, రైతులు ఎగువన ఉన్న మైసమ్మ ముల, తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డీ తో గంగనాల ప్రాజెక్ట్ కు నిరు తెచ్చె పనీలో శ్రమదానం చేశారు. అంతె కాక గంగనాలప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలో ఉడటం,సంబధిత నిటి పారుదల అధికారులు పర్యవేక్షణ లేక పోవటం ఓ వైపు రైతుల పాలిట శాపం గా మారీ గంగ ప్రాజెక్ట్ క్రింద ఇప్పటికే వేసిన వరి పంట పోలాలు ఎండీ పోయే పరిస్థితి వచ్చింది. ఎగువన జగిత్యాల జిల్లా ములరాంపుర్-నిర్మల్ జిల్లా పోన్ కల్ గ్రామ శివారు లో నిర్మించిన సదరు మాటు బ్యారేజీ నిర్మణ కాంట్రాక్ట దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయ లో రాల్లు చదును చేయటం తో అయకట్టు క్రింద ఉన్న ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపుర్, ఫకిర్ కోండపుర్,మల్లపుర్ మండలం లోనీ నడీకుట,మెగిలిపెట్, ఓబులపుర్,సంగెం శ్రీరాం పుర్,దామరాస్ పెళ్ళీ,వాల్గోండ అయకట్టుకు నిరు అందటం కష్టం గా మారీంది రైతులు విడుతల వారిగా గంగనాల కు నిరుతెచ్చె యత్నం చేయక తప్పటం లేదు. సంబదిత శాఖ అధికారులు స్పందించి అయకట్టు ఇక్టట్లు తిర్చాలని రైతులు కోరుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లేక ఎండిన కాలువ**

**అందుగుల నాగేష్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములకుర్తి**



గంగనాల మాట కాలువ సంబదిత శాఖ అది, కారుల పర్యవేక్షణ లేక కాలు గేటు పైకీ,క్రిందకు లేవటం లేదు ప్రస్తుతం ఎండకాలం పోలాలు వేసినం నిరు పంట లకు అందక పోవటం తో కాలువలో నిరు లేదని శ్రమాదానం చేసి నీరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.

**గంగనాల ప్రాజెక్ట్ నిరే మా పోలాలకు ఆదారం**

**కుంచాల రాజం... రైతు వేములకుర్తి**



గ్రామం లో అదిక సంఖ్య రైతుల పొలా లకు గంగనాల ప్రాజెక్ట్ కాలువనే అధారం ప్రస్తుతం కాలువలో నీరులేక పోవటంతో ఎండ కాలం పంటలుఎలాగోఅని అవేదన చెందుతున్నం.సంఘలవారిగా వెళ్ళి పంట లకు నిరు తెచ్చె ప్రయత్నం చేస్తున్నం.

## వామపక్ష పార్టీల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

### - సిపిఐ నాయకులు ఎండి ఉస్మాన్



మెట్ పల్లి, (కోరుట్ల) ఏప్రిల్ 13 (ప్రజాకలం ప్రతినిధి) :జగిత్యాల జిల్లా వామపక్ష పార్టీల సమావేశం 2024 ఏప్రిల్ 14న కోరుట్ల సిపిఐ కార్యాలయం సి ప్రభాకర్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ నాయకులు ఎండి ఉస్మాన్ వెల్లడించారు. 2024 ఏప్రిల్, మే నెలలో పార్లమెంటు తోపాటు 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఈ నేపథ్యంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలపై, ప్రజాస్వామ్యవాదులుపై, విభిన్న సామాజిక తరగతులపై దాడులు చేస్తున్నదన్నారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులుఎండి ఉస్మాన్ కోరారు.

## కొత్తపేట లో జే ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్




ఎండపల్లి : ఏప్రిల్ 13 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం రోజున జే ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జీరెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్ మండల యూత్ అధ్యక్షులు పూదరి రమేష్ వెల్గటూరు మాజీ సర్పంచ్ మెరుగు మురళి మండల యూత్ ఉపాధ్యక్షులు పొన్నం లక్ష్మణ్ పోలోజు రమేష్ గాజుల లక్ష్మణ్ రమేష్ ప్రభాకర్ జక్కుల స్వామి తదితరులు పాల్గొన్నారు

## గుల్లకోట లో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



ఎండపల్లి : ఏప్రిల్ 13 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఈరోజు 143 ఆవులు మరియు ఎడ్లకు 76 గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేయడం జరిగిందని పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ నాగరాజు కే కుమార్ ఏ రామ్ కుమార్ జి నవీన్ కె నారాయణ ఎం చంద్రయ్య పీ లక్ష్మి తదితరులు పాల్గొన్నట్లు పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు

## బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం



రాయికల్,ఏప్రిల్ 13(ప్రజాకలం ప్రతినిధి) రాయికల్ పట్టణ లక్ష్మి గార్డెన్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆధ్వర్యం లో రాయికల్ పట్టణ,మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న బి అర్ ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గారు హాజరైన జెడ్పీ ఛైర్మెన్ దావా వసంత సురేష్,జిల్లా పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు,మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ జివి గౌడ్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,జడ్పీటీసీ అశ్విని జాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,దీటీ రాజిరెడ్డి,రాజ లింగం,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,కౌన్సిలర్ లు మహేందర్, లతిక అనిల్, తురగ శ్రీదర్ రెడ్డి,మహేష్ గౌడ్,మ్యకల కాంతారావు,శ్రీరాముల సువర్ణ,అన్వారి బేగం హుస్సేన్,కో ఆప్షన్ సోహెల్,వనీత,మాజీ ఏఎంసి ఛైర్మెన్ రాజీ రెడ్డి,రాణి సాయికుమార్, ఉదయ శ్రీ లింగం గౌడ్,మండల పార్టీ మహిళా అధ్యక్షులు స్పందన,కో ఆప్షన్ సభ్యులు ముఖీద్,మండల పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు నాగరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు మోర రామ్మూర్తి,మండల ఉప అధ్యక్షులు కిషన్ రావు,మైనార్టీ సెల్ చాంద్ పాషా,కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన అధికారులు

హైదరాబాద్ : ఈనెల 17న జరగబోయే శ్రీరామ శోభాయాత్ర మార్గాన్ని నగర సిపి శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు, శోభాయాత్ర నిర్వాహకులు సందర్శించారు.శోభయాత్రలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను నిర్వాహకులకు సిపి సూచించారు. సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్ఆడుతూ శోభయాత్రని కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి. శోభయాత్రలో ఇతర మతస్థులను కించపరిచే,పాటలు గాని,ప్రసంగాలు గాని చేయకూడదు. శోభయాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్నీజాగ్రతలు తీసుకోవాలని అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. శోభాయాత్ర సీతారాం బాగ్ ద్రౌపతి గార్డెన్ నుండి ప్రారంభం అవుతుంది.

## బిసి రిజర్వేషన్లకు ములపురుషుడు బి పి మండల్


### - గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుక రాజు
### - జగిత్యాలలో బిపి మండల్ 42 వ వర్ధంతి వేడుకలు



జగిత్యాల ఏప్రిల్13( ప్రజాకలం జిల్లా ప్రతినిధి): బిసి ల రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని జగిత్యాల జిల్లా గొర్రె కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుక రాజు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గొర్రె కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో బీపీ మండల్ 42 వ వర్ధంతి , గొర్రె కాపర్ల సంక్షేమ సంఘం నాలుగో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్క రాజు మాట్లాడుతూ భారతదేశంలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని అతని చరిత్రను గత ప్రభుత్వాలు విస్మరించడం జరిగిందని విమర్శించారు.

రానున్న రోజుల్లో బీపీ మండల్ చరిత్రను వెలికి తీసి ప్రతి మండల కేంద్రంలో బీపీ మండల్ విగ్రహలు ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. బీపీ మండల్ యాదవ కులంలో జన్మించి కేంద్ర స్థాయిలో ప్రభుత్వంపై పోరాటం చేసే స్థాయికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయం లోపల సఫలీకృతమయ్యాడని రాజు పేర్కొన్నారు. 40 సిఫార్సులతో కూడిన ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. అందులో కొన్ని మాత్రమే ఇప్పుడు అమలవుతున్నాయని తెలిపారు సమాజం అతని ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో అతని సిఫార్సులు అమలు చేసే విధంగా ప్రభుత్వ పెద్దలతో చర్చించి అమలు దిశగా ప్రయత్నం చేస్తామని రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లచ్చన్న, తొట్ల లక్ష్మీరాజం, జక్కుల తిరుపతి, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద నగదును సీజ్ చేసిన పోలీసులు



రుద్రంగి, ఏప్రిల్ 13, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఒకరి వద్ద 58 వేలు మరొకరి వద్ద 62 వేల నగదు దొరకగా సీజ్ చేసినట్టు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు అధికామొత్తంలో నగదు వెంట తీసుకొని ప్రయాణం చేయవద్దని కోరారు.చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేస్తుండగా ఎలాంటి రసిద్ లేకుండా తీసుకెళ్తున్న 58 వేల రూపాయలు అలాగే మరొకరి వద్ద 62 వేల రూపాయలు లభించాయని అట్టి డబ్బును సీజ్ చేసినట్టు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం ప్రయాణికుల వద్ద 50 వేలకు మించి ఉండకూడదని అన్నారు.అలాగే స్పోర్ట్స్ కిట్స్ అలాగే చీరలు గిఫ్ట్ ఆర్టికల్స్ తీసుకెళ్లొద్దని సూచించారు. ఎన్నికలు ముగిసే వరకు ప్రజలు సహకరించాలని కోరారు.

## నిరుపేద యువతి వివాహానికి దాతల సహాయం



రుద్రంగి, ఏప్రిల్ 13, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎల్ల రాజయ్య ఎంకమ్మ దంపతుల కుమార్తె ప్రమీల వివాహం ఈ నెల తేది 15 న ఉండగా ప్రమీల తల్లిదండ్రులు చిన్నప్పుడే అనారోగ్యంతో మరణించారు. ప్రమీల ది నిరుపేద కుటుంబం కావడంతో ప్రమీల పెళ్లి విషయాన్ని తెలుసుకున్న దుబాయ్ అద్నాన్ కార్ వస్ కంపెనీ అధినేత బొల్లి కుమార్ యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందించి మానవత్వం చాటుకున్నారు. అలాగే రుద్రంగి జడ్పిటిసి గట్ల మీనయ్య తనవంతు గా యువతి వివాహానికి ఎర్ కులర్ అందజేశారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ తనవంతు గా ఎలక్ట్రికల్ వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. చిన్నవయసులోనే తల్లిదండ్రులను కొల్పయిన యువతి వివాహానికి దాతలు అండగా నిలబడడం చాలా సంతోసకరమని అన్నారు. యువతి వివాహానికి అండగా నిలుస్తున్న దాతలకు కుల సంఘ సభ్యులకు నా కాలం అక్షర సత్యం టీం తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే రుద్రంగికి చెందిన జడ్పిహెచ్ఎస్ పాటశాల 2000-2001%ంఎ% బ్యాచ్ పూర్వ విద్యార్థులు యువతి వివాహ ఖర్చు నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తమ బ్యాచ్ తరపున ఎన్నో సేవ కార్యక్రమలు చేసామని ఇప్పుడు ప్రమీల వివాహానికి తమవంతు సహాయం అందజేసినట్టు తెలిపారు.

## శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తాం


### - ఘనంగా శ్రీపాధరావు వర్ధంతి వేడుకలు



పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు ఆశయ సాధన కోసం నిరంతరం పని చేస్తామని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ సురేష్ గౌడ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరవు 25వ వర్ధంతిని పురస్కరించికొని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషనవేన సురేష్ గౌడ్ లు పార్టీ శ్రేణులతో కలిసి శ్రీపాధరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్గా,మూడు సార్లు మంథని ఎమ్మెల్యేగా పేద ప్రజల కోసం ఆయన అనేక సేవలు చేశారని,నిజాయితీకి మారుపేరుగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో వారి తనయుడు,రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పాటుపడుతున్నారని పేర్కొన్నారు. శ్రీపాదరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్,తూముల సుభాష్ రావు,తాడూరి శ్రీమన్నారాయణ,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కుమార్ యాదవ్,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,ఉపాధ్యక్షులు వేముల రాజు,కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్,విజయేందర్ రెడ్డి,పూజారి మహేందర్,ఫసి,తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా

### -స్థానికిడినైన నా గెలుపుకు సహకరించాలి -ప్రొఫెసర్ డా.నతానియేలు




పెద్దపల్లి,ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) స్థానికుడినైన నాగెలుపుకు ప్రజలు సహకరిస్తె పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రొఫెసర్ డా.నతానియేలు పార్లమెంట్ ప్రజలను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో నతానియేలు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు స్థానికేతరులు పెద్దపల్లి ఎంపీలుగా గెలిచారని,నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో అవగాహన,పట్టు లేకపోవడంతో అభివృద్ధి జరగలేదన్నారు. పాలిటెక్నిక్,మైనింగ్,పీజీ కళాశాలలు,విశ్వ విద్యాలయం లేవని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక నాయకత్వం ఎంపీగా గెలవక పోవడమే ఇందుకు కారణమన్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన తాను స్థానికుడనని ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే విద్య,వైద్యం ఉపాధి,ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో కర్రె మహేందర్ రెడ్డి,జంగ మహేందర్ రెడ్డి,పల్లెల్ల వీరస్వామి,దొడ్డె బాపు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార పాటల సీడీ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

జగిత్యాల ఏప్రిల్13 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాలలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికల ప్రచార పాటల సిడి ని నాయకులు, కార్యకర్తలసమక్షంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. బయలెల్లి వస్తుండు జీవనన్న పేరిట అభిమానులు రికార్డ్ చేసిన ఎన్నికల ప్రచార పాటల సీడీని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ చైర్మన్లు గిరి నాగభూషణం, విజయలక్ష్మి, దేశాయ్, కాంగ్రెస్ నాయకులు శోభారాణి, కొత్త మోహన్, చిట్ల అంజన్న, ముస్కు ఎల్లారెడ్డి, డాక్టర్. శైలేందర్ రెడ్డి,చిట్ల లత, బింగి సుమ, రజిత తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల కష్టం వృధా పోనివ్వం

### - రాబోయే ఎన్నికల్లో అవకాశం కల్పిస్తాం
### - వంశీనీ భారీ మెజార్టీతో గెలిపించాలి
### - కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు

మంచిర్యాల : కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా కార్యకర్తల కష్టం వృధా పోనివ్వమని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ఆర్పి గార్డెన్ లో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి స్థానిక సంస్థ గత ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చాడు. పెద్ద పెల్లి పార్లమెంటు ఎంపీఅభ్యర్థి గడ్డం వంశీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. వంశీ ఎంపీగా గెలిస్తే కేంద్రం నుండి ఎక్కువ నిధులు తీసుకురావచ్చు అని అన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, బిజెపి నుండి రైతులకు ఒక పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఐదు హామీలను అమలు చేసిందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ మాట్లాడుతూ ఎంపీగా గెలుపొందాక బెల్లంపల్లికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరయ్యేలా చేయడంతోపాటు బెల్లంపల్లిలో సూపర్ ఫాస్ట్ ట్రైన్లు ఆగేల కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేక్ మక్కాన్సింగ్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఐఎన్టీయూసీ నాయకులు వెంకట్రావు జనప్రసాద్ మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతశ్రీధర్ ముచ్చర్ల మల్లయ్య చిలుముల శంకర్ రామ్ చందర్ నాతారిస్వామి బండిప్రభాకర్ సూరిబాబు నర్సింగరావు సంతోష్ హరీష్ గౌడ్ ప్రదీప్ మునిమంద రమేష్ దుర్గ భవాని హైమావతి శారద స్వరూప తో పాటు ఆయా మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేద్దాం ఎమ్మిగనూరు ను అభివృద్ధి చేసుకుందాం

ఎమ్మిగనూరు : పట్టణంలోని మిలిటరీ కాలనీ దరగా దగ్గర నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక వార్డ్ కౌన్సిలర్ రజిత ప్రతాపరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంబ్న మొదలుపెట్టారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరులో మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగుర వేద్దామని ఎమ్మిగనూరు నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పిలుపునిచ్చారు. 29 వ వార్డు మిలిటరీ కాలనీ లో ఇంటింటికీ తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. వార్డులో వృద్ధులను, మహిళలను, వివిధ వృత్తుల వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఐదేళ్లుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్పపాదయాత్రలో ప్రజల ఇబ్బందులను చూసి వారి అభివృద్ధికి నవరత్నాల పథకాలు తీసుకువచ్చారన్నారు. గతం లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులందరినీ ప్రజల దగ్గరకు పంపించారని చెప్పారు. దీంతో ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేసిన మేలు వారికి వివరించడంతో పాటు ఇంకా అవసరమైనవి ఏమైనా ఉంటే తెలియ జేసే అవకాశం కల్పించారన్నారు. ఈ ప్రచారంలో బుట్టా శివ నీలకంఠ వార్డ్ నాయకులు మామయ్య, నరసింహులు, శివారెడ్డి, తేజా రెడ్డి, గోకరమ్మ, నారాయణ, శివ, పాండు, నాగరాజు, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, పట్టణ అధికార ప్రతినిధిసునీల్ కుమార్, రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచాని వెంకటేష్ వక్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ అబ్రార్, కౌన్సిలర్లు డిష్ కేశవరెడ్డి ఇన్చార్జులు వడ్డే వీరేష్, తార రాజశేఖర్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, మంజునాథ్, వెంకటేశ్వర్ రెడ్డి, సలీం, యూసుఫ్, ప్రభాకర్, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ పార్లమెంట్ సీటును గెలిపించుకొని సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలి

వర్ధన్నపేట : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్యంను ఎవరు వ్యతిరేకించడం లేదు. కేవలం బిఆర్ఎస్, బిజెపి పార్టీలో ఉండే నాయకులు, పార్టీలు మారే దళిత నాయకులు మాత్రమే కడియం కావ్యను వ్యతిరేకిస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా నరకుడు వెంకటయ్య వర్ధన్నపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ అంటేనే భయం పట్టుకుంది. బిఆర్ఎస్, బిజెపి నాయకులు మాదిగ, మాల, బైండ్ల అనే సెంటిమెంట్ ఉపయోగించి కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత కార్యకర్తలను డైవర్ట్ చేసే కుట్ర చేస్తున్నారని ఆ కుట్రలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలకు వెంకటయ్య పిలుపునిచ్చారు. మన మాదిగలను సమాజంలో గౌరవిస్తున్నారంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే గా ఉన్న ఆరూరి రమేష్ నియోజకవర్గంలో మాదిగలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండే మాదిగలకు న్యాయం చేయలేదు కాబట్టే ఓడించారు. ఆరూరి రమేష్ ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో స్థానికుడివా అని ప్రశ్నించాడు. గడచిన పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వర్ధన్నపేట నియోజకవర్గంనికి తెచ్చావో ఆ నిధులతో నువ్వు ఏం అభివృద్ధి చేశావో ప్రజలకు తెలియపరచు అని నిలదీశారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కోసం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి వరంగల్ పార్లమెంటు సీటును సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు.

## శ్రీపాదరావు వర్ధంతికి అధిక సంఖ్యలో హాజరు కావాలి

### - కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు

కమాన్ పూర్ : కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగే శ్రీపాదరావు వర్ధంతికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు లు అధిక సంఖ్యలో హాజరు కావాలని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కావున కమాన్ పూర్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు శ్రీధర్ బాబు శ్రీను బాబు లా అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అలాగే మంథని నియోజకవర్గంలో పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సమావేశం ఉన్నందున కార్యకర్తలు మంథని కి తల్లి రావాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సమావేశంలో నీ ఏడుగురు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని కమాన్ పూర్ మండలం నుండి అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి

కడప : పులివెందుల లో ని వైయస్సార్ ఆడిటోరియంలో బలిజ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గంలోని బలిజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ బలిజలకు 31 ఎమ్మెల్యే 5 ఎంపీ స్థానాలు ఇచ్చామని, బలిజలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గడచిన 16 నెలలుగా వర్షాలు పడలేదని గండికోట, చిత్రావతి, పైడిపాలెం, కార్యకర్తలు ప్రాజెక్టులను నీళ్లు పుష్కలంగా నింపినందు వల్లనే ప్రస్తుతం రైతులకు తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉందని అన్నారు. 2014 లో చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, జనసేన, బిజెపి, కూటమి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్క హామీని విస్మరించారని అన్నారు. చంద్రబాబు నాయుడు కు ధైర్యం సరిపోలేదని 2014 లో ఇచ్చినటువంటి అబద్ధపు హామీలను మళ్లీ ఇస్తున్నారని అధికారం కోసం చంద్రబాబు నాయుడు దిగజారిపోతారని మా కుటుంబం లో కూడా చీలికలు తెచ్చారని ఎంత ద్వేషంతో వాళ్లు మాట్లాడుతున్నారో చూడాలని, వైఎస్ భాస్కర్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి, ఎలాంటి వాడో ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసని అన్నారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టెలని గడచిన మూడేళ్లుగా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టినప్పటికీ చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో ఉన్నామని అన్నారు.

## బిపి మండల్ సిఫార్సులు అమలు చేయాలి

### - జికెఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్
### - పెద్దపల్లిలో జికెఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు



పెద్దపల్లి, ఏప్రిల్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రభుత్వానికి, గొర్రె కాపరులకు మధ్య వారధిలా బిపి మండల్ సిఫార్సుల అమలు కోసమే గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆవిర్భవించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. గొల్లెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవం, బిపి మండల్ 42వ వర్ధంతిని పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గొల్లెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మారం తిరుపతి యాదవ్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. బిపి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ తో కలిసి మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కాపరులకు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెగ్యులేటర్ మార్కెట్ ఆవశ్యకతపై వివరించామన్నారు. రెగ్యులేటర్ మార్కెట్ తో గొర్ల కాపరులు, మాంస వినియోగదారులు తూకం పద్ధతిలో గొర్రెలను, మేకలను కొనుక్కునే అవకాశం దొరుకుతుందని తద్వారా రైతులకు, వినియోగదారులకు సరైన న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మార్కెట్లను ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అనుసంధానంతో నిర్వహించినట్లయితే సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని ముఖ్యమంత్రికి వివరిస్తూ లేఖ రాయడం జరిగిందని అన్నారు. రెగ్యులేటరీ మార్కెట్ ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేస్తామని, సంఘాల ఆర్థిక బలోపేతం కోసమే జికెఎస్ఎస్ పనిచేస్తుందని, బిపి మండల్ సిఫార్సుల అమలు కోసం పోరాటం చేఇస్తామని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ మాట్లాడుతూ బిపి మండల్ సిఫారసులు అమలయితే దేశంలో బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు యాదవ్, మేకల నరసయ్య యాదవ్, అట్ల సాగర్ యాదవ్, ఆవుల రాజేష్, బత్తిని లక్ష్మణ్, తమ్మనవేని అంజి, కొమ్మ లచ్చయ్య, మల్లెత్తుల ఐలయ్య, కాల్వ కొమురయ్య, గంగనేని రఘు, కొమ్మ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ టాలెంట్ సర్చ్ ఓలంపియాడ్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబర్చిన అరబిందో విద్యార్థులు

### - విద్యార్థులకు గోల్డ్ మెడల్ తో పాటు స్మార్ట్ వాచ్, ప్రశంసా పత్రాన్ని అందజేసిన స్కూల్ డీన్ వీరన్న, ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్




ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ అరబిందో హై స్కూల్ ఘత కొన్ని సంవత్సరాలనుండి విద్యార్థిని విద్యార్థులకు ఉన్నతమైన విద్యనందిస్తూ వారు ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ విజయవంతంగా కొనసాగుతుంది. ఘత నవంబర్ నెలలో ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలు నిర్వహించగా ఈ యొక్క పరీక్షలలో ఆల్ ఇండియా స్థాయిలో చాలామంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో 7వ తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రణతి 4వ తరగతి చదువుతున్న అక్షయ్ ఖన్నా, 9వ తరగతి చదువుతున్న విహారికలు ఆల్ ఇండియా స్థాయిలో 2వ స్థానాన్ని కైవసం చేసుకోగా గర్వించిన స్కూల్ యాజమాన్యం వారు కనబరిచిన ప్రతిభకు కానుకగా స్మార్ట్ వాచ్ ని గిఫ్ట్ గా ఇచ్చారు. అదేవిధంగా 3వ తరగతి చదువుతున్న అన్విత, 6వ తరగతి చదువుతున్న రేవంత్ ఆల్ ఇండియా స్థాయిలో 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు స్కూల్ డీన్ వీరన్న తెలిపారు. అంతేకాకుండా 65 మంది విద్యార్థిని విద్యార్థులు స్వర్ణ పథకాలను గెలుచుకోవడమే కాక 100మందికి పైగా విద్యార్థులు చక్కని ఫలితాలని సాధించారు. ఇంకా చక్కటి ఆల్ ఇండియా ర్యాంకు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులను స్కూల్ డీన్ వీరన్న ప్రిన్సిపల్ దిలీప్ సింగ్ అభినందించి వారికి బహుమతి తో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి. అకాడమిక్ కోఆర్డినేటర్ మహేష్, అకాడమిక్ డీన్ వీరన్న, ప్రైమరీ ఇంచార్జ్ అనిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక, నియంతృత పాలన చేస్తున్న బిజెపిని ఓడించండి

### - సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్) ప్రజా వ్యతిరేక నియంతృత్వ పాలన చేస్తున్న బీజేపీ ని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హనుమకొండ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం , వేల్పుల సారంగపాణి అధ్యక్షతన శనివారం హనుమకొండలోని బాలసముద్రంలో గల ఏ ఐ టి యు సి కార్యాలయంలో సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ గత 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య పాలన అంతమై పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని, కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 కోడ్ లుగా మార్చివేశారని అన్నారు. అలాగే రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను, విద్యుత్ బిల్లులను తెచ్చి బలవంతంగా రైతులపై, ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తుందని, రైతులు నల్ల చట్టాలను రద్దు చేయాలని 13 నెలలు పాటు చలి, వాన, ఎండ లెక్కచేయకుండా ఆందోళన కొనసాగించారని, పోరాటానికి మోడీ మోకాళ్లపై కూర్చుని క్షమాపణ కోరుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నట్లు చెప్పారని, కానీ ఆ నల్ల చట్టాలు రద్దు చేసినప్పటికీ గతంలో ఉన్నటువంటి రైతు అనుకూల చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదన్నారు. నీతిమాలిన రాజకీయాలు చేస్తున్న ఇలాంటి ప్రభుత్వాలను గద్దెదించవలసిన అవసరం కార్మికులపై ఉందని గుర్తించాలని, అందుకోసం కార్మిక వర్గం రాబోయే కాలంలో బిజెపిని ఓడించాలని ఆయన కార్మికులు ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ,ప్రధాన కార్యదర్శి జక్కురాజు




గౌడ్ మాట్లాడుతూ మతోన్మాదం ఈ దేశానికి అత్యంత ప్రమాదకరమైందని ఆ రోజే భగత్ సింగ్ అన్నారని, ఈ దేశంలోని బిజెపి మతం పేరుతో, కులాల పేరుతో భారత దేశ ప్రజలను విభజిస్తూ వారు అధికారం రావడానికిఉపయోగించుకుంటున్నారన్నారు.

దేశ సంపదను ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం కట్టపెడుతున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ బిజెపి ప్రభుత్వం చట్టాలను మార్చి సంస్థల యజమానులకు అనుకూలంగా వ్యరిస్తున్నారని అందుకోసమే రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్యమై హక్కుల సాధించుకోవడానికి పోరాటాలు ఉధృతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి, జిల్లా నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి, రామ రాజేష్ ఖన్నా, బత్తిని సదానందం, అనుకారి అశోక్ , ఆదరి రమేష్ , కర్రే లక్ష్మణ్ , రేణిగుంట్ల దుర్గాప్రసాద్, వేల్పుల వీరేశం, చిన్నాల అజయ్ ,గుంటి రాజేందర్, వనజ, రాస మల్ల దీన, మేకల శంకర్, వల్లపు వెంకన్న, అద్వైత, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లో కాంగ్రెస్ దే గెలుపు : కొండా సురేఖ

పటాన్ చెరు : మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ మళ్లీ కైవసం చేసుకోబోతుందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామంలో గణేష్ గడ్డ దేవాలయంలో పూజా కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ ఎం పి అభ్యర్థి నీలం ముదిరాజ్ తరపున ఎన్నికల ప్రచార రథాలను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మైనం పల్లి హనుమంతరావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మెదక్ లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది. ఇతర పార్టీలు బీసీలను బహిష్కరించాయన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రణాళికా బద్ధంగా పార్టీ విజయానికి కృషి చేస్తున్నామని,. పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు శాసనసభ ఎన్నికలలో కొంత కమ్యునికేషన్ గ్యాప్ తో ఓటమి పాలయ్యామని, పొరపాట్లు సాదారణంగా జరుగుతుంటాయని.. వాటిని మనమే పరిష్కారం చేసుకుందామన్నారు. బేషజాలు, భేదాభిప్రాయాలు వీడనాడి పార్టీ గెలుపునకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ యంపి ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ కు మాత్రమే పోటీ ఉంటుందన్నారు మేము కొట్టే పంజాలకు ఇతర పార్టీలు గిలగిల కొట్టుకోవాల్సిందేనన్నారు. మెదక్ పార్లమెంట్ సీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ బిసీలకు కాంగ్రెస్ మాత్రమే అవకాశం కల్పిస్తుంది న్నారు ఈ సారి మెదక్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు.

## మంత్రిపొన్నం పై మండిపడ్డ బండి సంజయ్

కరీంనగర్: మంత్రి పొన్నం ప్రభాకర్ ,మాజీ ఎంపీ వినోద్ కుమార్ లపై ఎంపి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేసారు. పొన్నం... మీ పార్టీ మాట తప్పినందుకు, గాంధీభవన్ వద్ద దీక్ష చేయ్.. కేసీఆర్ 10 ఏళ్లపాటు అరిగోసప పెట్టినందుకు తెలంగాణ భవన్ వద్ద దీక్ష చేయ్. 80 కోట్ల మంది పేదలకు మోదీ అన్నం పెడుతున్నందుకు.. కరోనా వ్యాక్సిన్ ఇచ్చినందుకు దీక్ష చేస్తారా? కేసీఆర్ పాలనలో అన్న వర్గాలను దగా చేసినప్పుడు ఒక్కనాడు కూడా దీక్ష ఎందుకు చేయలేదని అన్నారు. వడ్ల కుప్పలపై రైతులు గుండెపగలి చస్తుంటే... ఎందుకు దీక్ష చేయలేదు. వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన తరువాతే కొనుగోలు చేయాల్సిందే. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస ధరకు వడ్లను కొంటారా? లేదా? పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎందుకు ఇవ్వడం లేదు? వడ్ల కొనుగోలుపై ప్రభుత్వం ఎందుకు సమీక్ష జరపడం లేదు? బీఆర్ఎస్ పాలనలో వడ్ల కొనుగోలుపై అరిగోస పడ్డ రైతులకు అండగా నిలిచింది మేమే ప్రధాని అభ్యర్థి తెలియని కూటమికి ఎలా ఓటేస్తారు? నిధులు తెచ్చి అభివృద్ధి నేను చేస్తుంటే... మీరు ప్రచారం చేసుకుంటారా? అభ్యర్థే దొరకని కాంగ్రెస్, అపర మేధావి కలిసి నన్ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు.

## లింగాల, సింహాద్రిపురంలో షర్మిల యాత్ర

కడప : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు వైఎస్సార్ జిల్లా పులివెందులలో బస్సు యాత్రను చేపట్టారు. మాజీమంత్రి వైఎస్ వివేకా కుమార్తె సునీతతో కలిసి రోడ్షోలు, సభల్లో పాల్గొంటారు. లింగాల, సింహాద్రిపురంలో పర్యటన అనంతరం సాయంత్రం ఆరున్నర గంటలకు పులివెందుల చేరుకుంటారు. అక్కడ రోడ్షో అనంతరం సభలో ప్రసంగిస్తారు. షర్మిలకు మద్దతుగా సునీత దంపతులు కూడా ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. నియోజకవర్గంలోని పలువురు నేతలను నిన్న కలిశారు. షర్మిల రేపు జమ్మలమడుగు, ప్రొద్దుటూరులో పర్యటిస్తారు. దీంతో ఈ విడత బస్సుయాత్ర ముగుస్తుంది

## చిన్నారుల తల్లిదండ్రుల ఆనందం వెలకట్టలేనిది

కమాన్ పూర్ : చిన్నారుల పట్టబద్రుల గెటప్ చూసి తల్లిదండ్రుల్లో ఆనందం వెలివిలుస్తుందని కంఫర్ట్ గ్రామ స్కూల్ కరస్పాండెంట్ వినయ్ సౌమ్య లు అన్నారు. కంఫర్ట్ పాఠశాలలో ఘనంగా బాలల స్నాత కోత్సవం వేడుకలు కంఫర్ట్ పాఠశాలలో ఘనంగా జరిగాయి. కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో శుక్రవారం యూకేజీ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు వినయ్, సౌమ్య మాట్లాడుతూ చిన్నారులను భావి భారత పట్టభద్రులుగా చూసి వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల చిన్నారుల్లో స్ఫూర్తి పెంపొందుతుందన్నారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్

కమాన్ పూర్ : లపెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన సుందిళ్ల సురేష్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెమిని గౌడ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది .సుందిళ్ల సురేష్ గతంలో 2008 సంవత్సరంలో ఎన్ ఎస్ యు ఐ విభాగంలో జిల్లా కార్యదర్శిగా ఉమ్మడి కమాన్పూర్ మండల ఉపాధ్యక్షునిగ విద్యార్థుల సమస్యల కోసం కృషి చేయడంజరిగింది నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తాను అని చెప్పడం జరిగింది. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి యువ నాయకులు దుద్దిళ్ల శీను బాబు కి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్కి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కి యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జెమిని గౌడ్ కి రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ బాపన్నకి మండల కన్వీనర్ పెరలా మహేశ్వర్ రావు కి ముస్త్యాల గ్రామ కమిటీ వారికీ సుందిళ్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన

### - మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి

మంథని : మంథని మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు హనుమాన్నగర్లో మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి సందర్శించి కాలనీలోని నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో ముఖ్యంగా మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లకు సంబంధించిన సమస్యలనూ స్థానిక ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికే వార్డుల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వీలైనంత తొందరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తాగునీటికి సంబంధించినటువంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని అలాగే పారిశుద్ధ్యం కి సంబంధించి కూడా పూర్తిస్థాయిలో తమ సిబ్బందిని ఉపయోగించుకొని కాలనీలను శుభ్రంగా ఉంచే విధంగా కృషి చేస్తున్నమని రానున్న రోజుల్లో మంథని మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. మంత్రిశ్రీధర్బాబు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో సామాన్య ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తమ పాలకవర్గం నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాలనీ వాసులతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ దెబ్బ పై అవగాహన
# పలు చోట్ల ఓ ఆర్ యస్ పాకిట్స్ పంపిణి





మధిర ఏప్రిల్ 13( ప్రజా కలం ప్రతినిధి ) మధిర మండలం పరిధి లో పీహెచ్ సి దెందుకూరు వైద్య లు డా పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ల్లో పట్టణల్లో పారా మెడికల్ సిబ్బంది ప్రజలు కు వడ దెబ్బ గురించి అవగాహన పరిచి అవసరం ఐనా వారికీ ors పాకిట్స్ సరఫరా చేస్తున్నారు అని ఆరోగ్యపరి వేక్ష కుడు లంకా కొండ య్య వివరించారు ఇందులో భాగంగా ఈ రోజు తొండ్ల గోపవరం తొర్ల పా డు ఖమ్మం పా డు చిలుకూరు రు దెందుకూ రు దేశినేని పాలెం మహాదేవపురం మడు పల్లి మధిర టౌన్ లో ఆయా ప్రాంత ల్లో అంగన్వాడీ గ్రామ పంచాయతీ వీధి అరుగు లు వద్ద ప్రజలు కు మరియు ప్రత్యేక ము గా ఉపాధి హామీ కూలీ లుకు వడ దెబ్బ గురించి సంపూర్ణ గా అవగాహన పరచి ఓ ఆర్ ఎస్ పాకిట్స్ ఇస్తున్నారు అని ఆయన వివరించారు రైతు కూలీ లు ఉదయం పొలం వెళ్లి 11గంటలకు తిరిగి రావాలి అని ఖద్దర్ బట్టలు ధరించాలి అని వృద్ధులు గొడుగులు చెప్పులు ధరించాలి అని రంగు బట్టలు సిల్క్ బట్టలు ధరించ్చా వద్దు అని పలు విషయం లు ప్రజలు కు అవగాహన పరచి నారు

ఈ కార్యక్రమం లో పీ హెచ్సీ ఆరోగ్య పారా మెడికల్ సిబ్బంది సనప గోవింద్ సుబ్బలక్ష్మి కౌసెల్య లంకా కొండ య్య ఏఎన్ఎం లు వంగూరి విజయకుమారి భారతి. లక్ష్మి డి లీలా సునీలా రాణి నాగమణి రాజేశ్వరి బి ఆరుణా జె విజయలక్ష్మి విజయకుమారి నాగమని బస్తీ. పల్లె దావా ఖానా వైద్య సిబ్బంది డా హేమ లత జాహ్నవి ఎం ఎల్ హెచ్ పి లు ఐశ్వర్య వెంకట లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ నాగేశ్వరావుఆయా ప్రాంత జిపి సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఐకేపీ సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## హామీలను అమలు చేయాలని
# గిరిజన తండాల్లో విస్తృత ప్రచారం
### సేవాలాల్ సేన పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుగులోత్ నెహ్రూ నాయక్.

పాలేరు ఏప్రిల్ 13(ప్రజా కలం న్యూస్)

తిరుమలాయపాలెం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సేవాలాల్ సేన పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గులోత్ నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మేకల తండా కుక్కల తండా ఇస్లావత్ తండాల లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ గిరిజనులను చైతన్యం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గిరిజన తండాల్లో గిరిజనులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్ సర్కార్ వి ఆరు గ్యారంటీలు కావని ఆరువందల అబద్ధాలని ఆయన విమర్శించారు.



ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 24 గంటలు విద్యుత్తు అందించిన ఘనత ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యం కరెంటు కోతలతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని రైతాంగానికి సాగునీరు లేక పంటలు ఎండి పోతున్న కాంగ్రెస్ సర్కారు పట్టించుకోవడంలేదని రైతు రైతులకు రెండు లక్షల రుణమాఫీ గృహలక్ష్మి క్రింద ప్రతి మహిళకు 2500 రూపాయలు వితంతు వృద్ధాప్య ఒంటరి మహిళల కు పెన్షన్స్ పెంచుతామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ సర్కారు అమలు చేయటంలో విప్లవం చెందారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో భూక్య బద్రు నాయక్ బానోత్ సోమల వీరు నాయక్ సోనీ కాంతమ్మ, లాలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# అందుబాటులో లేని మధిర
# మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త ఆటోలు



మధిర ఏప్రిల్ 13

( ప్రజా కలం ప్రతినిధి )

మధిర గత రెండు నెలలుగా రిపేర్లు నెపంతో షెడ్యూకే పరిమితం ప్రజా శ్రేయస్సు కంటే పనులకే మక్కువ న్నట్లు వ్యవహారిస్తున్న మధిర మున్సిపాలిటీ ఒకవైపు చెత్త తీయరు మరోవైపు చెత్తను తగలబెడుతూ పర్యావరణ కాలుష్యానికి కానుకలుగా మారుతున్న మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్యని పాటించుకోని అధికారులు-దుర్గంధంతో వెదజల్లుతున్న వీధులు ఏ వీధిలో ఎప్పుడు పారిశుధ్యం జరుగుతున్నది తెలియని వైనం అసహనంలో ప్రజానీకం గతంలో లాగా వీధులు శుభ్రం చేసినప్పుడు ఆ వీధి వాసుల నుండి సంతకం తీసుకునేవారు ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి చెప్పిన మున్సిపాలిటీ.

మున్సిపల్ సిబ్బంది వీధుల్లోకి వచ్చినప్పుడు అక్కడ నివాసం ఉండే వారి దగ్గర నుండి వీధిని శుభ్రం చేసిన క్లియరెన్స్ కోసం సంతకాలు తీసుకుంటే ఏ వీధిలో ఎప్పుడు ఏ విధంగా పారిశుధ్యం జరుగుతుందనేది క్లియర్ గా అర్థమవుతుంది ఈ పద్ధతిని ప్రవేశపెట్టాలని అత్యధిక ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్యం సరిగా జరగకపోవడం వలన ఎక్కడబడితే అక్కడ పట్టణంలో ప్రధానమైన స్థలాల్లో చెత్త దర్శనమిస్తుంది. ఆ ప్రాంతాలు దుర్గంధంగా మారుతున్నాయి. ఇప్పటికైనా పాలకవర్గం కమిషనర్ దృష్టి పెట్టి ప్రధానంగా పారిశుధ్య సమస్యను అరికట్టాలని మధిర మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు



## జాతీయ స్థాయి ఫలితాలలో మధిర సెయింట్ ఫ్రాన్సిస్
# విద్యార్థులు విజయ దుందుభి

మధిర ఏప్రిల్ 13 ( ప్రజా కలం ప్రతినిధి )

మధిర పట్టణం లోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారు. గత జనవరి నెలలో జరిగిన "సిమో నేషనల్ ఒలింపోయిడ్",ఫైనల్ పరీక్షలో 70 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 50 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ సాధించి, ఆలిండియా లెవెల్ లో మొదటి, రెండవ, మూడవ నాలుగవ మరియు ఐదవ బహుమతులు సాధించారు. అంతేకాకుండా 10 మంది విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజులతోపాటు, 5 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పాఠ శాల ప్రిన్సిపాల్ ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను బహుమతులతో పాటు, గోల్డ్ మెడల్, మరియు ప్రశంస పత్రాలను అందజేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం నుంచే సరైన పట్టుదలతో లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికోసం శ్రమించి తప్పకుండా విజయం సాధించాలన్నారు. తరగతి నాలుగు గోడల మధ్య కేవలం చదువు మాత్రమే కాకుండా బాహ్య ప్రపంచంలో జరిగే ప్రతి పోటీ పరీక్షకు సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఈ పరీక్షలో మొదటిబహుమతి తొమ్మిదో తరగతి చదువుతున్న సీబీఎస్ఈ ఎం.తేజ కార్తికేయ రెండవ బహుమతి తొమ్మిదో తరగతి చదువుతున్న కే. హరిదీప్ స్టేట్ మూడవ బహుమతి తొమ్మిదవతరగతి సీబీఎస్ఈ చదువుతున్న జి సాయి నాగజ నాలుగవ బహుమతి కె.ఆదిత్య సౌరి మరియు ఐదవ బహుమతి ఎనిమిదవతరగతి చదువుతున్న ఎం.రాజదుర్గారావు అందుకున్నారు. అంతేకాకుండా మిగిలిన విద్యార్థులు కన్సోలేషన్ ప్రైజ్ తో పాటు, బంగారు పతకాలు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంగ వీడు లో డెంగ్యూ డేంజర్ బెల్






మధిర ఏప్రిల్ 13

( ప్రజా కలం ప్రతినిధి )

గ్రామంలో డెంగ్యూతో ఇప్పటికే ఒకరు మృతి ప్రతి ఇంటిలో ఒక డెంగ్యూ పేషెంట్ గ్రామంలో లోపించిన పారిశుధ్యం, వైద్యుల నిర్లక్ష్యం తూతూ మంత్రంగా వైద్య శిబిరాలు , గ్రామ పారిశుధ్య విషయంలో పట్టించుకున్న అధికారులేరని గ్రామ ప్రజలు వాపోతున్నారు.మధిర మండల పరిధిలోని వంగవీటి గ్రామంలో డెంగ్యూ డేంజర్ గా మారింది. గత కొద్ది కాలంగా గ్రామంలోని అనేక మంది డెంగ్యూ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్నారు.

కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన సుమారు 17 యువతి డెంగ్యూ వ్యాధితో చనిపోయినట్లు సమాచారం. గ్రామంలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి అధికంగా ఉన్నప్పటికీ వైద్య శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా క్యాంపులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. కనీసం ఏఎన్ఎం కూడా వ్యాధికి కారణమైన విషయాలపై గ్రామంలో అవగాహన కల్పించడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.


ఏఎన్ఎం, ఆశాలు కనీసం అందుబాటులో లేకపోవడం ఫోన్ చేసినా కూడా స్పందించకపోవడంతో ప్రజలు విసుకు చెందుతున్నారు. డెంగ్యూ వ్యాధిని కలిగించే దోమలు విపరీతంగా గ్రామంలో ఉన్నాయని దీనికి ముఖ్య కారణం పారిశుధ్యం లోపించడమే. త్రాగునీటిలో ట్యాంక్ ను శుభ్రపరిచే విధానంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ ఏమి చర్యలు తీసుకోవడం లేదని త్రాగునీరు వల్ల ఎక్కువ డెంగ్యూ వ్యాధి గ్రామంలో ప్రబలుతుందనాయి అని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి సత్వరమే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా వైద్య సదుపాయాలను గ్రామ ప్రజలకు కల్పించాలని వంగవీటి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేసే కొద్ది మరిన్ని డెంగ్యూ వ్యాధి కేసులు ఎక్కువ ప్రమాదం ఉన్నందున దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విందు ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

వైరా ఏప్రిల్ 13 (ప్రజాకలం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరాలోని తల్లాడ రోడ్డులో వే బ్రిడ్జి పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన విందు ఫ్యామిలీ రెస్టారెంట్ ను రెస్టారెంట్ నిర్వాహకులు చెరుకూరు వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు వెంకటేశ్వరరావు గోపి మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు అనుగుణంగా పసందైన వంటకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చెరుకూరి



చలపతిరావు, వర్తక సంఘం ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, రామకృష్ణ, మిట్టపల్లి కిరణ్, విజయ్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గడపగడపకి నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు
### నాగర్ కర్నూల్ బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ నే గెలిపిస్తాం

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 13 / ప్రజా కలం న్యూస్:

శనివారం వనపర్తి లో భరత్ ప్రసాద్ ను గెలిపించాలని పలు వార్డులలో లాభారటి సమృద్ధి అభియాన్ భాగంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి గడపగడపకి నరేంద్ర మోడీని యొక్క సంక్షేమ పథకాలు లభించిన ఇంటికి వెళ్లడం జరిగింది. వారు సంతోషంగా ఆహ్వానించి మేము ఈరోజు నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలు పెద్ద ఎత్తున కోరుకుంటున్నారు ఆనాటి కాలంలో రావణాసురుడు వధించడానికి రాముడి ఎలా జన్మించాడు. అదేవిధంగా పాకిస్తాన్ టెర్ర లిస్టులను అంత మొందించడానికి ఈనాటి కాలంలో నరేంద్ర మోడీ రాముని అవతారం ఎత్తినాడు అని చెప్పడం జరిగింది.మా ఓటు తప్పకుండా నరేంద్ర మోడీకే ఓటు వేస్తాం భరత్ ప్రసాద్ అనే గెలిపిస్తాం.అని పెద్ద ఎత్తున ప్రతి ఇంటి దగ్గర చెప్పడం జరుగుతుంది ఏ కిరాణం షాపుకు వెళ్లిన కూరగాయలు పూలు పండ్లు వ్యాపారం దగ్గరికి వెళ్లిన ప్రతి ఒక్కరూ దేశానికి నరేంద్ర మోడీ కావాలని చెప్పడం జరిగింది. చిరు వ్యాపారులు మున్సిపాలిటీలో నరేంద్ర మోడీ యొక్క రుణము పథకం తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తెలిపినారు 25 26 2 33 24 వార్డులలో ప్రతి ఇంటికి గడపగడపకు తిరగడం జరిగింది. మైనార్టీలకు పీఎం విశ్వకర్మ కింద వనపర్తి లో మైనార్టీ సోదరులు చాలామంది అప్లై చేసుకోవడం జరిగింది భారతదేశంలో మైనార్టీలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం నరేంద్ర మోడీ యొక్క గొప్పతనం అని మైనార్టీ



సోదరులకు తెలపడం జరిగింది. ఎక్కడ విన్న ఎవరి నోట విన్న భరత్ ప్రసాద్ అనే గెలిపించాలి నరేంద్ర మోడీని దేశ ప్రధాని చేయాలని ముచ్చటగా మూడోసారి 400 పై చిలుకలో సీట్లు వస్తాయని ప్రతి ఇంటి కాడ తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ,బిజెపి చిత్తారి ప్రభాకర్,నాయకులు సూరి, బాలస్వామి,రాజన్న సాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ నుంచి టీచర్ల మధ్యే పోటీ

అదిలాబాద్ : ఆదిలాబాద్ లోక్ సభ బరిలో ఈసారి ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొంది. ఎస్టీ రిజర్వ్ పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఈసారి ఆదివాసులకే అభ్యర్థిత్వాలు ఖరారు చేయడం ఒక ఎత్తైతే పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల వైపు రావడం ఆసక్తికర పరిణామం. 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు, ప్రత్యర్థి మాజీ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి గోడం నగేష్ పై 58 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి నరేష్ జాదవ్ మూడోస్థానంలో నిలిచారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సారి కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందుగానే సభల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆదివాసీకే సీటు ఖరారు చేయడంతో ముగ్గురు ఆదివాసీ గోండు తెగకు చెందిన అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ స్థానాన్ని చేజారనివ్వకుండా బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తుంది. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన మాజీ ఎంపీ గోడం నగేష్ కు టికెట్టు ఖరారు చేయడంతో పాటు ఆదివాసీల ఓట్లపైనే పూర్తిగా గురిపెట్టిన పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా ఒక్కో పోలింగ్ బూత్ కు 370 ఓట్లు తగ్గకుండాప్రణాళికలు రచిస్తుంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 2111 పోలింగ్ బూత్ లు ఉండగా బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ మూడు ఎస్టీ నియోజక వర్గాల్లో పట్టుసాధించేందుకు ఇప్పటి నుంచే పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. మిగతా పార్టీల కంటే గోడం నగేష్(ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా ఇదే నియోజక వర్గం నుంచి ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్ టి సెగ్మెంట్ల నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు నలుగురు గెలుపొందడంతో విజయం ఖాయమనే ధీమావ్యక్తమవుతుంది. అయితే పార్టీ టికెట్టు దక్కక నైరాశ్యంలో ఉన్న ఎంపీ సోయం బాపురావుహైకమాండ్ నేతలతో టచ్ లోనే ఉన్నా పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. గత పది రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన సోయం బాపురావు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. తనకు కేంద్రంలో నామినేటెడ్ పదవి ఇస్తానంటేనే గోడం నగేష్ తో కలిసి ప్రచారంలో పాల్గొంటానని తేల్చి చెప్పడం గమనార్హం. మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ కూడా పార్టీకి దూరంగానే ఉండటంతో లంబాడల ఓట్లు ఈసారి ఎటువైపు దారిమళ్లుతాయో అనే అనుమానం కలుగుతోంది. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి నేరుగా కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సుగుణపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. గతంలో ప్రగతి శీల ఉద్యమాల్లో, ఆదివాసీ ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆత్రం సుగుణకు ఆదివాసుల ఓట్లు దండిగా పడతాయని పార్టీ అధిష్టానం అంచనా వేస్తుంది. ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన ఒకే ఒక కాంగ్రెస్ అభ్యర్థి వెడ్మబొజ్జు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క పట్టుబట్టి ఆత్రం సుగుణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావ డం సీఎం రేవంత్ రెడ్డి... ఇంద్రవెల్లి సభ విజయవంతం కావడం పార్టీలో ఉత్తేజాన్ని నింపింది. పైగా రాజకీయ ఉద్దండులైన మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, విఠల్ రెడ్డితోపాటు డీసీసీబీ ఛైర్మన్ అడ్డి బోజారెడ్డి, జడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావుతో సహా ద్వితీయ శ్రేణి క్యాడర్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరడం ఆత్రం సుగుణకు కలిసొచ్చే అంశంగా భావిస్తున్నారు. తొలిసారిగా కాంగ్రెస్ మహిళా అభ్యర్థిని పోటీలో దించడంతో మహిళల ఓట్లు పడతాయని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు. తొలిసారి లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వ్యూహాత్మకంగా ఆదివాసులు ఓట్లపైనే భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి లంబాడాల మెజార్టీ ఓట్లు పడుతాయన్న ధీమాతో లంబాడ తండాల్లో ప్రచారం ముమ్మరం చేస్తూ మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2008లో కాంగ్రెస్ లో చేరిన ఆత్రం సక్కు అంతకు ముందు ఉపాధ్యాయుడిగానే పనిచేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సక్కు 2014లో ఓటమి చవిచూశారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి తర్వాత బీఆర్ఎస్ లో చేరిన ఆత్రం సక్కు గిరిజనులు, గిరిజనేతరుల ఓట్లపై భారం వేసుకుని ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ముగ్గురు ఆదివాసీ అభ్యర్థుల మధ్య ఆసక్తికర పోరు నెలకొనగా, గెలుపు ఓటములను నిర్ణయించే గిరిజనేతరుల ఓట్లే ఇక్కడ కీలకంగా మారనున్నాయి. ఇదిలా ఉంటే ఆదిలాబాద్( నుంచి ప్రధాన పార్టీలు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆదివాసీలు కావడంతో మరోవైపు గిరిజనేతర్ల ఓట్లు గెలుపోటములపై కీలక ప్రభావం చూపనున్నాయి.

# బెంగళూరులో మూతపడిన వ్యాపారాలు

బెంగళూరు : బెంగలూరులో నీటి ఎద్దడి మరింత తీవ్ర రూపం దాల్చింది. కర్ణాటక రాజధాని అయిన బెంగలూరులో నీటి కష్టాలు తప్పడం లేదు. తాగునీటి కొరత మొత్తం బెంగళూరు బిజినెస్ వ్యవస్థనే సమూలంగా మార్చేసింది. అనేక చిరు హోటళ్లు ఇప్పటికే నీటి కొరతతో మూత బడ్డాయి. పెద్ద పెద్ద హోటల్స్ లో టాయ్‌లెట్ కు వెళ్లాలన్నా టోకెన్ సిస్టమ్ పెడుతుండటం విశేషం. నీటి సమస్య తీవ్రతకు ఇంతకంటే ఉదాహరణ ఏం చెప్పాలి? అని అంటున్నారు బెంగళూరు వాసులు. ఇప్పటికే బెంగళూరు నగరంలో చాలా మంది తమ సొంతూళ్లకు బయలుదేరి వెళ్లారు. ఉన్నవాళ్లలో కొందరు నీళ్లను ఆచి తూచి ఖర్చు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. చేతులు కడుక్కోవడానికి కూడా నీళ్లు ఉపయోగించడం లేదు. పేపర్లతో తుడుచుకుంటూ మమ అని అనిపించేటంత నీటి సమస్య ఉంది. కొన్ని పెద్ద పెద్ద హోటళ్లలో సాంబారు, రసం వంటి వాటిని మెనూలో ఉంచడం లేదు. మెనూలో సాంబారు వడ, రసం ఇడ్లీలతో పాటు భోజనంలో సాంబారు లేకుండా చట్నీతోనే కానిచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. మెనూను చూసి కస్టమర్లు కూడా సాంబారు అడిగితే నీటి ఎద్దడి అంటూ నేరుగానే చెబుతున్నారు. ప్రస్తుతం బెంగలూరులో పది రోజులకు ఒకసారి నీటి సరఫరాను బెంగళూరు మహా నగరపాలిక సంస్థ చేపడుతుంది. అందుకే ప్రతి నీటి బొట్టును కూడా గొంతు తడపుకోవడానికే వినియోగిస్తున్నారు. ప్రతి రోజూ స్నానాలు చేయడం కూడా కొందరు మానేశారు. శరీరం నుంచి దుర్గంధం రాకుండా సెంట్లు, స్ప్రేలను వాడుతున్నారని ఒక టెక్కీ చెబుతుండటం విశేషం. నీటిని నిల్వ చేసుకుంటే బెంగళూరు కార్పొరేషన్ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. నగరంలో బోర్లన్నీ ఎండిపోవడంతో సమస్య మరింత తీవ్రమయింది. రాజకీయ నేతల ఇళ్లకు మాత్రం రోజూ నీటి సరఫరా అవుతుండటాన్ని ప్రజలు నిలదీసిన ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక బెంగలూరులో ప్రస్తుతం నీటి ఎద్దడి నెలకొన్న కారణంగా భవనాల నిర్మాణాలను నిలిపేయాలని ఆపేశారు. వాటర్ బాటిల్స్ కూడా రేట్లను వ్యాపారులు పెంచేశారు. నీటి ఛార్జీలను కూడా పెంచడంతో కొనుగోలు చేసే శక్తి ఉన్న వారు మాత్రమే వాటిని ఇంటికి తెచ్చుకుంటున్నారుబెంగళూరులో బిల్డింగ్ కనస్ట్రక్షన్స్ పనులు నిలిచిపోవడంతో కూలీలు అనేక మంది తమ సొంతూళ్లకు ఇప్పటికే బయలుదేరి వెళ్లారు. దీంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. గత నెల రోజుల నుంచి బెంగలూరులో వ్యాపారాలు జరగక అనేక మంది తోపుడు బండ్లను మూసివేసుకున్నారు. ఖరీదైన హోటల్స్ మాత్రమే తెరిచి ఉంచాయి. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే మెస్ ల వద్ద కూడా క్లోజ్ అనే బోర్డులు దర్శనమిస్తుండటంతో అనేక మంది తక్కువ ధరకు ఆహారం దొరకక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా బ్రహ్మచారులు ఈ ఇబ్బంది నుంచి బయట పడేందుకు చేతికి వంటపని చెబుతున్నారు.

# సిక్సర్ అంటున్న కాంగ్రెస్... రామరాజ్యమంటున్న బీజేపీ

## - కరువు అస్త్రంతో గులాబీ




హైదరాబాద్ : వచ్చే నెలలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు ఒక్కో పార్టీ ఒక్కో ప్రచార అస్త్రాన్ని ఎంచుకుంటుంది. ఎవరి అస్త్రాలతో వారు సరికొత్త వ్యూహాలను రచిస్తూ ముందుకు వెళుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం,రామరాజ్యం వంటి నినాదాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారుతున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 17 స్థానాలు ఉండగా.....ఇటు కాంగ్రెస్ అటు బీజేపీ డజన్ కు పైగా సీట్లను కైవసం చేసుకుంటామని బలంగా చెబుతూంటే.... ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన గులాబీ పార్టీ మాత్రం గతంలో ఇచ్చిన " సారు.....కారు...పదహారు " వంటి నినాదాలను ఈసారి పక్కన పెట్టిందనే చెప్పాలి. రాష్ట్రంలోని ప్రధాన పార్టీల ఎజెండాలను ఒకసారి పరిశీలిస్తే.....ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ....ఇప్పటికే అమలు చేసిన పలు గ్యారెంటీ లను ప్రజల్లో బలంగా ప్రచారం చేసుకుంటుంది. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ భీమా పెంపు, ఇందిరమ్మ ఇండ్లు....వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుంది. రానున్న రోజుల్లో పంటల భీమా,రైతు భరోసా, వరికి బొనస్, పెన్షన్లు తదితర హామీలను రానున్న రోజుల్లో అమలు చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలోని ఓటర్లలో సగం జనాభా ఉన్న మహిళా ఓటర్లపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. కాగా రాష్ట్రంలోని వలు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పురుష ఓటర్లతో పోల్చితే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. అలాంటి స్థానాలలో కాంగ్రెస్ ఎక్కువ శ్రద్ధ పెడుతుంది. ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆధిపత్యం ఉన్న సెగ్మెంట్ల పై కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద అమలు చేస్తున్న గ్యారెంటీలను మహిళా ఓటర్లకు బలంగా ప్రచారం చేసుకుంటుంది. ఇటీవలే తుక్కుగూడ లో జరిగిన జన జాతర సభలో కూడా పెద్ద సంఖ్యలో మహిళలను పార్టీ సమీకరించింది. అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తో పాటు గత ప్రభుత్వ హయంలో జరిగిన వైఫల్యాలను కూడా కాంగ్రెస్ బలంగా ప్రచారం చేస్తుంది. మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్,కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి,ఫోన్ ట్యాపింగ్ ,గొర్రెల స్కాం, ఆవుల స్కాం....ఇలా అనేక వైఫల్యాలను ఎత్తిచూపుతూ....ఆ పార్టీనీ మరింత బలహీన పరిచేందుకు ఆ పార్టీ నేతలను వరుసగా కాంగ్రెస్ లో చేర్చుకుంది. ఆ పార్టీ నుంచి వచ్చే వలస నేతలకు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చి ముల్లును ముల్లుతోనే తీసే వ్యూహానికి కాంగ్రెస్ తెర లేపుతుంది. ఎన్నికల ప్రచార తీవ్ర రూపం తీసుకునే సమయానికి గులాబీ పార్టీని మరింత వీక్ చేసేందుకు బీఆర్ఎస్ ను ఉచ్చులో బిగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. పదేళ్లు పాలించి హ్యాట్రిక్ విజయం సాధించాలి అనుకున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రేక్ ఇచ్చారు. దీంతో ప్రతిపక్ష హోదాలోకి వెళ్లిపోయిన గులాబీ పార్టీ కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలో రైతులకు కష్టాలు మొదలు అయ్యాయని,రాష్ట్రంలో త్రాగు నీటి,సాగు నీటి కరువు ఏర్పడిందని,కరెంటు కోతలు మొదలు అయ్యాయని.....ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు గుప్పిస్తూ ఈ అంశాలనే ఎన్నికల ప్రచారానికి వాడుకుంటుంది. పదేళ్లలో లేని కరువు కాంగ్రెస్ ఏర్పడిన నాలుగు నెలలో వచ్చిందని దానికి కాంగ్రెస్ అసమర్థత, చేతే గాని పాలనే కారణమని,ఈ కారువు ప్రకృతి తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పొలం బాట పట్టారు. ప్రతిపక్ష నేత హోదాలో పొలం బాట పట్టి రైతులతో ముచ్చటించి వారికి ధైర్యం ఇస్తున్నారు. సాగునీటి సరఫరా చేయకపోవడం తో రైతులకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ డిమాండ్ చేశారు. నాలుగు నెలలోనే 200 మందికి పైగా రైతులు మరణించారని.....ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని కూడా అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే కేసీఆర్ చెబుతున్న మాటలను మాత్రం అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తిప్పి కొడుతున్నాయి. రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత కూడా కేసిఆర్ కు లేదని పదాల్లో వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం ఒక్క కుటుంబాన్ని కూడా కేసిఆర్ ప్రభుత్వం ఆదుకోలేదని,లక్షల్లో ఎకరాల్లో పంట నష్టం జరిగితే ఎంత మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించారు అంటూ బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు మండిపడుతున్నాయి. నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్యూహంగా 8 మంది ఎమ్మెల్యేలను గెలుచుకున్న బీజేపీ పార్టీ గత బిఆర్ఎస్ వైఫల్యాలను వివరిస్తూనే......వంద రోజుల కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పిస్తూ ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని,రామరాజ్యం తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తుతుంది. వీటితో పాటు ప్రధాని మోడీ ఇమేజ్,అయోధ్య శ్రీరాముడి ప్రణ ప్రతిష్ఠ,రాష్ట్రానికి పసుపు బోర్డు,గిరిజన యూనివర్సిటీ,ఎస్సీ వర్గీకరణకు హామీ తదితర అంశాలను బీజేపీ ప్రస్తావిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రధాని మోడీకి ఉన్న ఇమేజ్ ను వాడుకొని రాష్ట్రంలో అత్యధిక సభలు పెట్టాలని బీజేపీ నాయకత్వం ఆలోచిస్తుంది. బీజేపీ ముఖ్యంగా యువత,ఓటర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తుంది.

# 14 సీట్ల కోసం 14 నుంచి రేవంత్ ప్రచారం

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి రెడీ అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. 14 ఎంపీ సీట్లే లక్ష్యంగా బహిరంగ సభలు, రోడ్ షోలతో ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కంటే ముందుగానే..ఎన్నికల ప్రచార రంగంలోకి దిగుతున్నారు. ప్రతిపక్షాలను డిఫెన్స్‌లో పడేసేలా? ప్రచార ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు రేవంత్ రెడ్డి. వచ్చే నెల 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో ఈ నెల 14 నుంచి ఎన్నికల ప్రచారానికి తెరలేపనున్నారు సీఎం రేవంత్. ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మూడుకు తగ్గకుండా బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నారు. పబ్లిక్ మీటింగ్‌లతో పాటు రోడ్ షోలు నిర్వహించేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు సీఎం రేవంత్. ఇప్పుడికే ఆపరేషన్ ఆకర్ష్‌తో బీఆర్ఎస్, బీజేపీ నేతలను హస్తం గూటికి చేర్చుకుంటున్నారు. ఇంకా బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉన్న నేతలను లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో చేర్చుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్‌లోకి రాకపోయినా.. బీఆర్ఎస్‌లో సైలెంట్‌గా ఉండేలా ట్రిక్స్ ప్లే చేస్తున్నారు రేవంత్ రెడ్డి. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తూ.. కొత్త, పాత నేతల మధ్య సమన్వయం ఉండేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఇక ప్రచారంలో వంద రోజుల పాలనను ప్రజల్లో తీసుకెళ్తూనే? పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలను వివరించేలా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పడికే ప్రతి ఎంపీ నియోజకవర్గానికి ఒక సమన్వయ కర్తను నియమించారు. వాళ్లు హైదరాబాద్, ఢిల్లీలోని వార్ రూమ్‌లకు టచ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు అభ్యర్థి గెలుపుపై సర్వేలను అందచేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నారు.

# ఓటు జారీ గల్లంతైందే..



హైదరాబాద్ : రాజకీయ పార్టీ బలంగా ఉంది అని చెప్పుకోవాలంటే అందరూ చూసే ఒకే ఒక్క పాయింట్..ఆ పార్టీకి ఎంత ఓటు షేర్ ఉంది అనే. ఈ ఓటు షేర్ అనేది రాజకీయ వ్యవహారిక భాషలో ఓటు బ్యాంక్ అని చెప్పుకోవచ్చు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. వారందర్నీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. ఓటు బ్యాంక్ ఉన్న పార్టీకే విలువ ఉంటుంది. ఈ ఓటు బ్యాంక్ ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో క్రియేట్ చేసుకుంటూ ఉంయి. కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంసాల ఆధారంగా సృష్టించుకుంటా యి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే. ప్రస్తుతం దేశంలో అయినా రాష్ట్రాల్లో అయినా రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాల సపోర్టుతోనే. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరు శాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కుల బలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని..అంతే ప్రాంత భావనతో అయితే ఏకపక్ష విజయాలు వస్తాయి.. ప్రజలంతా ఓటు బ్యాంక్ అవుతారని అనుకున్నారు. అందుకే ప్రజల్లో నిగూఢంగా ఉన్నా తెలంగాణ వాదాన్ని అందుకున్నారు. ఒడిదుడుకులు అయినా ఆయన ముందుకు సాగారు. విజయంతం అయ్యారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే విజయాస్త్రం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు..కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెం ట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజ కీయంగా తప్పటడుగు వేశారు. తెలం గాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమయ్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. రెడ్డి వర్గానికి కేసీఆర్ చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన కేబినెట్‌లో ఆరుగురు రెడ్డి మంత్రులు ఉండేవారు. కానీ వారంతా సంప్రదాయకంగా కాంగ్రెస్ మద్దతుదారులు. సెంటిమెంట్ కారణంగా బీఆర్ఎస్‌కు మద్దతిచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందేమీ లేదంటే.. వారు ఎంత దూరమయ్యారో అర్థం చేసుకోవచ్చు. చివరికి బీసీల్లోని ప్రధాన సామాజికవర్గాలను కూడా కేసీఆర్ కొన్ని కీలక నిర్ణయాలతో దూరం చేసుకున్నారు. ముదిరాజ్ లాంటి పెద్ద సామాజికవర్గానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు. పద్మశాలీలకు కూడా టికెట్లివ్వలేదు. పైగా గెలవలేరని అందుకే ఇవ్వలేదని మొహం మీదనే చెప్పారు. దాంతో 26.25 లక్షలున్న ముదిరాజుల ఓట్లలో అత్యధికం బీఆర్ఎస్ కు దూరమైంది. అలాగే 11.80 లక్షలున్న పద్మశాలీల్లో కూడా తమనుపై కేసీయార్ చిన్నచూపు చూశారని దూరమయ్యారు. ముదిరాజ్ నేత అయిన ఈటల రాజేందర్ ను కేసీయార్ కావాలనే అవమానించారనే అభిప్రాయం వాళ్లలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం బీసీల మద్దతే. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలంగా మల్చుకుంది. పై సామాజికవర్గాలు బలమైన మద్దతుదారుగా ఉండటం వల్లే 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రాష్ట్రవిభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో పై సామాజికవర్గాలు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉండటంతో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. 2023 ఎన్నికల్లో కేసీయార్ స్వయంకృతం వల్ల మెజారిటి సామాజికవర్గాలు దూరమవ్వటంతో ఫలితం రివర్స్ అయింది. ఇప్పుడు కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకనే 17 పార్లమెంటు సీట్లలో ఆరుసీట్లను బీసీలకే కేటాయించారు. జహీరాబాద్, నిజామాబాద్ నియోజకవర్గాలను మున్నూరుకాపులకు కేటాయించారు. చేవెళ్ళ సీటులో ముదిరాజ్ ను పోటీచేయిస్తున్నారు. సికింద్రాబాద్ టికెట్ ను గౌడ్ కు ఇచ్చారు. భువనగిరిలో గొల్ల కురుమ, హైదరాబాద్ సీటును యాదవ సామాజికవర్గానికి కేటాయించారు. అలాగే బీసీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ముదిరాజ్ సామాజికవర్గంలోని పెద్దలతో భేటీ అవబోతున్నారు. అలాగే మున్నూరుకాపులు, యాదవులతోనూ సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే దూరమైన వర్గాలను దగ్గర చేసుకోవడం అంత తేలిక కాదు. సక్సెస్ అయితే మాత్రం బీఆర్ఎస్ ఉనికిపై వస్తున్న సందేహాలన్నీ పటాపంచలు అయిపోతాయి.

# టూరిస్ట్ అభ్యర్థిని కాదు స్థానిక సేవకుడిని..

**- కార్మిక కుటుంబానికి చెందిన నేతను - ఆదరించి అభిమానిస్తే ప్రజల కష్టాల్లో సేవకుడి నవ్వుతా**

**- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి : టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక ప్రజల సేవకుడిని అని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్లను కలిసి స్థానికంగా వున్న వ్యాపార సముదాయాలను కలియు తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి తనను భారాస అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ఎంపీ అభ్యర్థిగా అవకాశాన్ని కల్పించారని గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు అనేక సేవలందించానని ఈ ప్రాంత కుమ్మరి కుంట వాసుడనని ఉద్యోగరీత్యా గోదావరిఖనిలో పుట్టి పెరిగానని ఇక్కడి సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని గతంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తాను టూరిస్ట్ అభ్యర్థిని కాదని స్థానిక అభ్యర్థిని ప్రజల కష్టాల్లో భాగస్వామ్యమై వారి బాగోగులు చూసుకుని ఆప్తుడుగా నిలిచి సేవలందిస్తానని అన్నారు. ఇక్కడ పోటీ చేసే అభ్యర్థి అపర కుబేరులని తాను కార్మిక కుటుంబానికి చెందిన వాడనని ప్రజలు తమతో ఉండే నాయకుడిని ఆదరించి అభిమానించాలని వేడుకొన్నారు వచ్చిపోయే వారితో సమస్యలు పరిష్కారం కావని స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా తాను ముందు ఉంటానని అన్నారు. అనంతరం వాకర్లను కలిసి పేరుపేరునా పలకరిస్తూ ఓట్లను ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు గతంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై ఆలోచన చేయాలని గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రస్తుతం పూర్తిగా విస్మరించారని తిరిగి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బారస అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు అనంతరం స్థానిక కూరగాయల మార్కెట్ తో పాటు పట్టణంలోని పాలు కాలనీలలో ప్రచారం నిర్వహించి రానున్న పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు,సింగిల్ విండో ఛైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, మోహన్ రావు ,మహిళా నాయకురాలు దాసరి ఉష,మాజీ రైతు జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ఐల రమేష్,మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, యూత్ అధ్యక్షులు గుడుగుల సతీష్,సీనియర్ నాయకులు సూర శ్యామ్, తిప్పారపు దయాకర్,ములుగూరి అంజయ్యగౌడ్, దీకొండ భూమేష్ ,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఫక్కీర్ యాదవ్, కొయ్యడ అరుణ్,అన్నేడి మహిపాల్ రెడ్డి ,గౌరవ కౌన్సిలర్ లు గుర్రాల శ్రీనివాస్, బాబు రావు, కూకట్ల గోపి, రెవెల్లి తిరుపతి, గొట్టం మహేష్,పసేడ్ల సంపత్,సీనియర్ నాయకులు బోయిని ముత్యాలు, గెల్లు శ్రీనివాస్,అమ్ముల భూమయ్య, సర్వర్, సురేందర్ రెడ్డి, వహీద్,పెగడ పర్శరాములు,రఫీక్, కనవేన సతీష్,బండి సంపత్, నిశాంత్ రెడ్డి, రాంచంద్రారెడ్డి ,గెల్లు మహేందర్,నరేందర్, విజయ్, బైరగోని ప్రభాకర్, ఎల్లారావు, ఏకశీల శ్రీనివాస్, గందే మల్లిఖార్జున్, రాజేందర్,ఎంపీటీసీ శీలం శంకర్,మాజీ సర్పంచ్ లు వెూరపల్లి వెూహన్ రెడ్డి,శ్రావణ్, తిరుపతి, వెంకటేష్, నాయకులు గట్టు శ్రీనివాస్,ఒజ్జ శ్రీనివాస్, అంజయ్య,ఎరుకొండ రమేష్, తిరుపతి లతోపాటు పెద్ద సంఖ్యలో బారాస పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## కల్లు దుకాణాలపై ఆదివాసి మహిళల దాడి..

అదిలాబాద్ : తలమడుగు మండలం, ఉమ్రి, కోసాయి, దహగావ్ గ్రామాల్లో మద్యం దుకాణాల పై ఆదివాసి మహిళలు మూకుమ్మడి దాడులు నిర్వహించి ఈత, తాటికల్లు నిల్వలను ధ్వంసం చేశారు.... తమ గ్రామంలో ఇక నుంచి మద్యపాన నిషేధాన్ని విధిస్తున్నట్లు ఆదివాసి మహిళలే ప్రకటించుకున్నారు... తమ గ్రామాల్లో కల్లు విక్రయాల వల్ల యువత పెడతోవ పడుతున్నారని, అదే విధంగా రైతులు, రైతు కూలీలు కూడా మద్యానికి బానిసలుగా మారి ఆరోగ్యాలు చెడగొట్టుకుంటున్నారంటూ ఒక్కసారిగా ఆందోళనకు దిగి కల్లు దుకాణాలపై దాడులు నిర్వహించి నిలువలను ధ్వంసం చేశారు... ఇకనుంచి తమ గ్రామంలో కల్లు గాని మద్యం గాని విక్రయించ వద్దంటూ తీర్మానాలు చేసుకున్నారు..

## ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పలేదు..

ఏలూరు : ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని నేను ఎప్పుడూ చెప్పలేదని నరసాపురం రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామరాజు అన్ని గ్రామాలలో ప్రచారం చేశారని అది వాస్తవమని అన్నారు. అయితే నేను ప్రజాక్షేత్రంలో ఉండాలని రెండున్నర కోట్ల మంది ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

## రైతులకు ఇంకా అందని నష్టపరిహారం

పిఠాపురం: వైసీపీ ప్రభుత్వం రైతులపట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నియోజకవర్గంలో ఎక్కడాకూడా రైతులనుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు అనేది చేయట్లేదని,తుఫానులో పంట కోల్పోయిన రైతులకు ఇప్పటి వరకూ నష్టపరిహారం ఇవ్వలేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆవేదన వ్యక్తంచేశారు..గొల్లప్రోలు మండలం మల్లవరంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పర్యటించి,కల్లాల్లో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు.రైతులతో మాట్లాడి,వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడారు.కార్యక్రమంలో ఉలవకాయల దేవేంద్రుడు,మల్లిపూడి వీరబాబు,మడికి ప్రసాద్,సఖుమళ్ళ గంగాధర్,బర్ల అప్పారావు,చిట్టూరి సుబ్బారావు,నెక్కల సత్యనారాయణ,దుడ్డు నాగు తదితరులు పాల్గొన్నారు..

## కాపులను నట్టేట ముంచింది ముద్రగడ

తాడేపల్లి గూడెం : కాపు కాపు నాయకులు తనస్వార్ధ రాజకీయాల కోసం కాపులను ఉద్యమాల పేరుతో ఉసిగొల్పి నట్టేట ముంచిన ముద్రగడ కాపు నేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తాడేపల్లిగూడెం కాపు నాయకులు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం లోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాపు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు ఉద్యమం పేరుతో కాపులకు ఏదో చేస్తారని నమ్మకంతో కాపులంతా ముద్రగడ వైపు వెళ్తే వారికి మిగిలింది కేసులు తప్ప ఏమీ లేవన్నారు. కాపులపై భరోసా ఉంటే భేషరతుగా పవన్ కళ్యాణ్ కు సపోర్ట్ చేయాల్సింది పోయి జగన్ దేశ ముష్టి కోసం పాగులాడారని ఆరోపించారు. కాపులలో పెద్ద అని చెప్పుకోవడం తప్ప కాపులకు ముద్రగడ చేసిందేమీ లేదన్నారు. మంత్రి పదవి తీసుకున్న కొట్టు సత్యనారాయణ కాపులకు ఏం చేశారని ప్రశ్నించారు. కాపులు ఏమైనా నిర్మాణాలు చేపడితే వారి వారిని వేధించడం తప్ప కొట్టు సత్యనారాయణ ఏం చేశారు అన్నారు. కాపు యువకులను రౌడీ లుగా చిత్రీకరించి కేసులు పెట్టించారని గుర్తు చేశారు. కాపులంతా నిస్వార్ధ రాజకీయాల వైపు నిలుస్తారని ప్రజల కోసం పరితపించే పవన్ కళ్యాణ్ వెంటే ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు అడబాల నారాయణమూర్తి, గుండమోగల సురేష్, రామిశెట్టి సురేష్, యడ్లపల్లి శ్రీరామ్, అంబటి కృష్ణ, గట్టు గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం

### - ఎమ్మెల్యే సతీమణి జయమ్మ,కూతురు ప్రియాంక రెడ్డి

కౌతాళం : అర్హులైన నిరుపేద కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమలతో ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్పి ప్రభుత్వం అని మా నాన్నను నాలుగో సారి ఆదరించి గెలిపించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలే వైసిపి పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కూతురు ప్రియాంక రెడ్డి ఇంటింటి ప్రచారంలో పేర్కొన్నారు .శుక్రవారం మండలం కేంద్రం లో కౌతాళం కాలనీల్లో ఇంటింటా ప్రచారం వైసీపీ పార్టీ నాయకులు మండలా నాయకులు ప్రహ్లాద చారి, సర్పంచ్ పాల్ దినకర్, మాజీ సర్పంచ్ అవతారం ,దాట్ల సుబ్బరాజు, వడ్డే రాముడు, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగ శ్రీశ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గాలో ఎమ్మెల్యే సతీమణి జయమ్మ, కూతురు ప్రియాంకమ్మ యువ నేత వై ప్రదీప్ రెడ్డి సతీమణి సీతారామరెడ్డి కూతురు ప్రత్యేక ఫతేహాలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే .బాలనాగిరెడ్డి మద్దతుగా ఉదయం మండల నాయకులతో కలిసి హనుమాన్ నగర్ ,పింజరిగేరి ,కబ్బేర్ ఏరియా, బయటికేరి మారెమ్మ గుడి, కాలనీల్లో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీ ఇంటి వద్దకు రావాలంటే మరొక్కసారి వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు...ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రహ్లాద చారి, ఎంపీపీ అమరేషప్ప , వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి కో ఆప్షన్ నెంబర్ మాబు సాబ్,సర్పంచ్ పాల దినకర్ ,తిక్కయ్య, సమాద్, వడ్డే రాముడు,రమణ గౌడ్ ,కుంబులూరు అనిల్ కుమార్, చౌదరి బసవ,భీమేష్, ఇద్రుశ్,తదితర నాయకులు, సర్పంచులు ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారం ప్రారంభించిన గోకుల్ కృష్ణా రెడ్డి

నంద్యాల : నంద్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని ఈ రోజు ప్రారంభించారు. తన సొంత గ్రామమైన భీమవరంలో తన ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ 9 గ్యారెంటీ పథకాలను వివరించిన గోకుల్ కృష్ణారెడ్డి. అనంతరం కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటేయాల్సిందిగా అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తొమ్మిది గ్యారంటీలను ప్రజలందరికీ వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచారంలో భాగంగా గ్రామస్థులు కృష్ణారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. తన ఎన్నికల ప్రచారానికి నీరాజనం పలికారు. వెళ్లిన ప్రతి చోటా తమ మద్దతు ఇస్తామని తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కర్నూలు జిల్లాకు చెందిన కీలక నేతలు

### పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

కర్నూలు: కర్నూలు జిల్లా చెందిన పలువురు కీలక నేతలుముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా ధూళిపాళ్ల వద్ద ఉన్న రాత్రి బస వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో కోడుమూరు నియోజకవర్గానికి చెందిన కీలక నేత ,మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే కర్నూల్ జిల్లా పరిధిలో రాజకీయంగా పేరొందిన కుటుంబానికి చెందిన కోట్ల హరి చక్రపాణి రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఆలూరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ టిడిపి నాయకురాలు డాక్టర్ మసాల పద్మజ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే భారతీయ జనతా పార్టీకి చెందిన ఆలూరు నియోజకవర్గంకు చెందిన కురువ శశికళ తో పాటు ఆంధ్రప్రదేశ్ కురువ సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణమోహన్ తదితరులు సీఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి కర్నూల్ పార్లమెంటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బివై రామయ్య తదితరులు ఉన్నారు.

# సికింద్రాబాద్ పై కాంగ్రెస్ గురి

## - రంగంలోకి కోమటిరెడ్డి



హైదరాబాద్ : సికింద్రాబాద్ లోక్ సభ స్థానంపై అధికార కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. గతంలో చేజార్చుకున్న ఈ స్థానాన్ని ఈసారి ఎలాగైనా దక్కించుకునేందుకు పావులు కదుపుతోంది. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను పార్టీలో చేర్చుకుని, సికింద్రాబాద్ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. మరోవైపు లోక్సభ నియోజకవర్గ ఇన్ ఛార్జిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ లోక్సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జి లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారు. గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ నేతలకు రేవంత్ సూచించారు. ఇప్పటికే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన నివాసంలో అసెంబ్లీ ఇన్చార్జిలతో, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్థాయి సమావేశాలకు సిద్ధమవుతుంది. ఈరోజు నాంపల్లిలో తొలి అసెంబ్లీ స్థాయికి సన్నాహక సమావేశం జరుగనుంది.సికింద్రాబాద్ లోక్ సభ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి కనీస ప్రాతినిధ్యం లేకున్నా, పట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.అందులో భాగంగానే ఆపరేషన్ ఆకర్ష్ కు శ్రీకారం చుట్టింది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విజయం సాధించినా.....గ్రేటర్ లో ఒకటైన సికింద్రాబాద్ లో సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది.ఏడు స్థానాలకు గాను బిఆర్ఎస్ పార్టీ 6 స్థానాలు కైవసం చేసుకోగా....ఒక స్థానంలో మజ్లిస్ పార్టీ గెలుపొందింది. కొన్ని స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు కూడా కోల్పోయింది. దీంతో గ్రేటర్లో ఓటమిని తీవ్రంగా పరగణించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.....గ్రేటర్ హైదరాబాద్ రాజకీయాల పై ప్రత్యేక దృష్టి సారించింది.అందులో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి, మాజీ మేయర్ రామ్మోహన్,మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియుద్దిన్ మరియు కొందరు కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని....పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతుంది.అయితే సికింద్రాబాద్ లోక్ సభ సీటును పలువురు నేతలు ఆశించినా..... చివరికి ఆ సీటు దానం నాగేందర్ కే దక్కింది.ఇదిలా ఉంటే సికింద్రాబాద్ స్థానంలో గెలుపే లక్ష్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగాల్లో దిగారు. ఇన్ ఛార్జిగా నియామకం కాగానే తన నివాసం లోక్సభ అభ్యర్థి దానం నాగేందర్ తో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో మంత్రి సమావేశమయ్యారు.సికింద్రబాద్ లోక్ సభ పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి మంత్రి కోమటిరెడ్డి తెలుసు కున్నారు. పార్టీలో కొత్తగా చేరిన వారితో పాటు అధికారంలో ఉన్న కారణంగా పరిస్థితులు తమకు అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది.ఇటు బిఆర్ఎస్ పార్టీ సైతం సికింద్రాబాద్ లోక్ సభ్ స్థానంపై గెలుపే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తుంది. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన....పద్మ రావు అధ్యక్షతన సమావేశాలు జరుగుతున్నాయి. సనత్ నగర్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ నివాసంలో శనివారం పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ల,పార్టీ సీని యర్లు మరియు పార్టీ కార్యకర్తలతో అయన సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అయన సమావేశం నిర్వహించారు.ఇటు సికింద్రాబాద్ సిట్టింగ్ ఎంపిగా కొనసాగుతున్న కిషన్ రెడ్డి సైతం మరోసారి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈసారి గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.


## ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాయల...!

ఖమ్మం : ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాయల నాగేశ్వరరావు పేరు ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిపాదించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.ఎంపీ టిక్కెట్ కోసం రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి,ఇంకో వైపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్ పోటీ పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ ఈ ముగ్గురికి ఖమ్మం ఎంపీ టిక్కెట్ ను ఇచ్చేందుకు విముఖత చూపుతున్నట్లు తెలిసింది.అందులో భాగంగా ఇతర జిల్లాకు చెందిన మండవ వెంకటేశ్వరరావు పేరు వినిపించినప్పటికి కాంగ్రెస్ నేతలు అంగీకరించనట్లు తెలుస్తోంది.దింతో జిల్లాకు చెందిన రాయల నాగేశ్వరరావు పేరు తెరపైకి వచ్చింది. రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం,వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు. రాయల కుటుంబం జన్మతః సీపీఎం కు చెందినప్పటికి...అటుతర్వాత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం రాయల పనిచేస్తున్నాడు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రధాన అనుచరుడిగా ఉంటూనే,జిల్లాలోని మంత్రులు పొంగులేటి,తుమ్మల నాగేశ్వరరావు లతో సైతం సఖ్యత కలిగిన నేత పేరుంది. 2021 డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసి,బిఆర్ఎస్ అభ్యర్థి తాతా మధు తో పోటీ పడి ఓటమి పాలయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తగిన బలం లేకపోయినప్పటికీ హైకమాండ్ సూచన మేరకు పోటీ చేశారు. వీటన్నింటి నేపథ్యంలో రెండు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉంటున్నందున రాయల పేరు పరిశీలనలోకి వచ్చింది. ఇటీవల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవిని సైతం రాష్ట్ర ప్రభుత్వం రాయలకు ఇచ్చింది.దింతో పాటు రాయల నాగేశ్వరరావు కు జిల్లాలోని మిగిలిన నాయకుల ఆశీస్సులు కూడా ఉండటంతో ఆయన పేరు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## అవినీతి విచారణ నివేదికలను దాచి పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్ : గత ప్రభుత్వంలో జరిగిని అవినీతికి సంబందించిన విచారణ నివేదికలు ఎందుకు బహిర్గతం కావడం లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మీడియా ఇంఛార్జి ఎన్వీ సుభాష్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం చేసిన తప్పులపై విచారణకు ఆదేశాలు జారీ చేస్తామని పలుమార్లు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం. వీటిలో ప్రముఖమైనవి ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, ఫోన్ టాపింగ్ లాంటివాటి కి సంబందించిన విచారణ పారదర్శకంగా జరిపి ఎటువంటి దాపరికం లేకుండా వాటిని పబ్లిక్ డొమైన్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. వీటిని రహస్యంగా ఉంచడంతో పలు అనుమానాలకు తావిస్తోందని సందేహం వ్యక్తం చేయడం జరిగింది. మేడిగడ్డ బ్యారేజ్ కు సంబంధించి జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ విభాగం, కేంద్రంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా ఒక నివేదిక సమర్పించింది. ఈ రెండు నివేదికలు కూడా గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను, లోపాలను బట్టబయలు చేయడంతో పాటు అసలు ఏం జరిగిందని అంశాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే ఈ నివేదికలు ఏవి కూడా పబ్లిక్ డోమైన్ లో పెట్టడకుండా రహస్యంగానే ఉంచుతోందని ఆరోపించారు. తాము అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని, గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడ్డ ఏ ఒక్కరిని వదలబోమని పదేపదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటనలు చేశారు. అయితే మేడిగడ్డ, ఫోన్ టాపింగ్ విషయంలో అధికారులను బాధ్యులను చేసే ప్రయత్నం చేస్తున్నారు కానీ, వీటి వెనక ఉన్న బీఆర్ఎస్ నాయకుల గురించి ఒక్క మాటకూడా మాట్లాడడం లేదు.

# మానసికంగా క్రుంగిపోతున్న కవిత



న్యూఢిల్లీ : జైలు జీవితం ఎవరికైనా దుర్భరమే. అప్పటివరకు అయినవారితో కలిసి ఉంటూ.. అనుకున్న జీవితాన్ని జీవిస్తూ ఉండగా.. ఉన్నపళంగా ఊచల వెనక్కి వెళ్లడం ఎవరినైనా కుంగదీస్తుంది. అప్పటి వరకు ఉన్న గౌరవం, సదుపాయాలు, అనుబంధాలన్నీ దూరమై మానసిక గందరగోళంలోకి జారిపోతారు. కొందరు రోజుల వ్యవధిలోనే డిప్రెషన్ లోకి కూడా వెళ్లుతారు. కొందరు ఏళ్లు గడిచినా మానసికంగా దృఢంగానే ఉంటారు. సాధారణంగా ఒక వ్యక్తి జైలు పాలైనప్పుడు వారు గురయ్యే మానసిక పరిస్థితులను మానసిక నిపుణులు మూడు దశలుగా విభజిస్తారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనతికాలంలోనే అశేష అభిమానాన్ని సంపాదించుకున్న నాయకురాలు. బలమైన వాదనను వినిపించే మహిళ నేతగా ఉన్నారు. ఎంపీగా, ఎమ్మెల్సీగా నిత్యం ప్రజల్లో తిరిగారు. ఆమె లిక్కర్ కేసులో తిహార్ జైలులో ఉన్నారు. కోర్టుల్లోనూ ఆమెకు వరుస ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. కోర్టు ఆమెకు రిమాండ్ పొడిగించిన రోజు న్యాయమూర్తిని ఉద్దేశిస్తూ రాసిన నాలుగు పేజీల లేఖను విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మానసిక పరిస్థితి ఎలా ఉన్నదా? అనే చర్చ జరుగుతున్నది.సాధారణంగా ఒక వ్యక్తి జైలుకు వెళ్లినప్పుడు వెంటనే అక్కడి నుంచి బయటపడేది ఎలా? అనేది ఆలోచిస్తారు. తమకు ఉన్న పరిచయాలు, న్యాయమార్గాలు, అధికారం, ఇతర మార్గాలను అన్వేషిస్తారు. ఇది ప్రొటెక్టివ్ మెకానిజం దశలోకి వస్తుంది. ఎమ్మెల్సీ కవిత ఈ ఫేజ్ను దాటారు. రెండో ఫేజ్లో వారిలో మానసిక మార్పులు వస్తాయి. తాము నిర్దోషులను నిరూపించుకోవడానికి అవకాశాలు ఇవ్వాలని కోరుతుంటారు. వాస్తవానికి వాటితో ఫలితాలు ఉండకున్నా ఓ ప్రయత్నం చేస్తే అవకాశం దక్కుతుందేమోననే ఆశలు ఉంటాయి. తాము నిర్దోషులమని కోర్టుకు చెప్పాలని అనుకుంటారు. కవిత ఈ దశను కూడా దాటినట్టు చెబుతున్నారు.ఇక మూడో దశ ఎమోషన్స్ ఫేజ్. తాను మహిళను, తల్లిని, బిడ్డల భవిష్యత్ లేదా.. కులం, మతం, కుటుంబ పరిస్థితులు, అనారోగ్యం వంటి అంశాలను ఎంచుకుని బయటికి రావాలనే ప్రయత్నాలు చేస్తారు. తన కుమారుడికి పరీక్షలున్నాయని, తాను దగ్గర ఉండాల్సిన అవసరం ఉన్నదని కవిత మధ్యంతర బెయిల్ కోసం విజ్ఞప్తి చేశారు. లేఖ కూడా రాశారు. వీటి ఆధారంగా కవిత ఇప్పుడు మూడో దశలో ఉన్నారని మానసిక నిపుణులు చెబుతున్నారు. ఈ స్టేజీ దాటితే డిప్రెషనే.ఎప్పుడూ జనంలో తిరిగి.. నిత్యం ప్రశంసలు పొందే వారు జైలులో ఒంటరి జీవితాన్ని తట్టుకోలేరు. నిద్రపట్టకపోవడం, ఆహారం సహించకపోవడం వంటివి మొదలవుతాయి. ఈ దశకు రాకూడదంటే మానసికంగా చాలా బలంగా ఉండటం అవసరం. జైలులో మెడిటేషన్ చేయడం, తోటివారితో, సిబ్బందితో కలివిడిగా ఉండటం అవసరం. ఈ దశకు చేరుకోవడానికి కూడా ఒక్కో మనిషికి ఒక్కో అవధి ఉంటుంది. వారి వారి మానసిక దృఢత్వాన్ని బట్టి కొందరికి 40 రోజులు.. మరికొందరికి 120 రోజుల సమయం పట్టే అవకాశం ఉందని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు.మనవాళ్లెవరు? కానివారెవరు? అనే ఆలోచనలు వారికి వస్తాయట. ఆ తర్వాత అవే అనుమానాలు బయట పడుతాయి. ఒంటరితనం ఎక్కువగా కుంగదీస్తుంటుంది. కొన్ని అంశాలు జరగవని తెలిసి కూడా ప్రయత్నిస్తూ ఉంటారు. దీన్ని ఎలివేషన్ ఆఫ్ మూడ్గా వర్ణిస్తారు. ఒక వ్యక్తి నిత్యం వెళ్లేదారిలో ఏదైనా ఆటంకం వచ్చినప్పుడు మెదడు వెంటనే వేరే మార్గాలను అన్వేషిస్తుంది. గతంలో వెళ్లిన మార్గం, తెలుసుకున్న దారులను గూగుల్ మ్యాప్ లో చూపుతుంది. ఆ దారులు ఫలించవచ్చు, ఫలించకపోవచ్చును. కానీ, ఓ ప్రయత్నం చేయాలని అనుకుంటారు. జడ్జీకి లేఖ రాయడం ఇలాంటిదే. న్యాయమూర్తులు సహజ న్యాయసూత్రాలు, రాజ్యాంగ నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటారు. ఇందులో తన లేఖ ప్రభావం ఏమీ ఉండదని తెలిసినా ఆ ప్రయత్నం చేశారు. ఈ దశలన్నీ దాటిపోయాక ఎవరినీ నమ్మలేని స్థితికి చేరుకుంటారు. మైండ్ రీథింకింగ్లో పడిపోతుంది. కొన్ని సందర్భాల్లో పూర్తిగా కొలాప్స్ అవుతుంది. మరికొన్ని సందర్భాల్లో యాక్సెప్టెన్సీ పెరిగిత అప్రూవర్లుగా మారుతారని నిపుణులు చెబుతున్నారు

# ఆ ఆరింటిపై గులాబి గురి

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది బీఆర్ఎస్ పార్టీ. 17 ఎంపీ సీట్లలో ఆరు స్థానాలపై మాత్రం గులాబీ పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. గులాబీ పార్టీని వీడి జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న నేతల నియోజకవర్గాలను బీఆర్ఎస్ టార్గెట్ చేస్తోంది.చేవెళ్ల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న గడ్డం రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీగా ఉండి కాంగ్రెస్లో చేరారు. ఈ ఎన్నికల్లో ఆయన హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సెగ్మెంట్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో వరుస సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ గెలుపుకోసం వ్యూహాలు రచిస్తు న్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టు ఉండటంతో ఆవెకు ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించింది పార్టీ.జహీరాబాద్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బీబీ పాటిల్కు బ్రేకులు వేసేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు చక్రం తిప్పుతున్నారు. నాగర్కర్నూల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాములు బీజేపీలో చేరి తన కుమారుడు భరత్ను బరిలోకి దింపారు. ఆయనకు చెక్ పెట్టేలా అదే సామాజికవర్గానికి చెందిన బలమైన అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమా ర్ను బరిలోకి దించింది బీఆర్ఎస్. సికింద్రాబాద్లో ఎమ్మెల్యే దానం నాగేందర్ను కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేయడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ను బరిలోకి దించుతోంది. ఆదిలాబాద్లో గోడెం నగేష్ను ఎదుర్కొనేలా సీనియర్ నేత అత్రం సక్కుకు అవకాశం ఇచ్చారు. వరంగల్లో కడియం కావ్యను అభ్యర్థిగా ఖరారు చేసిన తర్వాత పార్టీ మారడంతో ఈ అంశాన్ని పార్టీ సీరియస్గా తీసుకుంది.ఓరుగల్లు నుంచి మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతకే అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోం ది. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ కూడా బీఆర్ఎస్ నుంచి వెళ్లిన నేత కావడంతో ఇద్దరికీ చెక్ పెట్టేలా బలమైన నేతను బరిలోకి దించాలని భావిస్తోంది బీఆర్ఎస్ అధిష్టానం. జిల్లాకు చెందిన నేతలతో పార్టీ అభిప్రాయ సేకరణ జరుపుతోంది. త్వరలో వరంగల్ అభ్యర్థిని పార్టీ అధికారికంగా ప్రకటించనుంది.పార్టీ మారి ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న నేతలకు చెక్ పెట్టడంతో పాటు గౌరవప్రదమైన స్థానాలు దక్కించుకుంటేనే పార్టీ క్యాడర్లో జోష్ పెరుగుతుందని భావిస్తున్నారు గులాబీ నేతలు.

## రెండు కిలోల గంజాయి స్వాధీనం

మేడ్చల్ : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ నుంచి తూప్రాన్ దారి లో రేకుల బాబి వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఓ టీ పోలీసులు కాపుకాచి, గంజాయిని పట్టుకున్నా రు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గిరి దారి (38), సికింద్రాబాద్ ప్రాంతంలోని తిరుమలగిరి కి చెందిన నల్ల రోహిత్ కుమార్ (24) గంజాయిని తరలిస్తుండగా ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రెండు కిలోల ఎండు గంజాయి, ఒక మొబైల్, తూకం యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మేడ్చల్ పోలీస్ లకు అప్పగించారు.

## బీజేపీవి లంగ మాటలు

### - కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్ : పది ఏండ్ల బీజేపీ పాలనలో దేశంలో పేదలు ఇబ్బంది పడుతున్నారని అన్ని సర్వేలు చెప్తున్నాయని కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. అయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు రేషన్ కార్డులు ఇచ్చింది. బీజేపీ ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు పెంచలేదు. వృద్ధులకు, వితంతవులకు ఒక్క పైసా కూడా పెన్షన్ పెంచలేదు. ధరలను నియంత్రిస్తాం, అవినీతిని నిర్మూలిస్తాం అన్నారు,నల్లధనాన్నివాళ్లే దోచుకున్నారు. ఏడాదికి కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు,ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. బిజేపీకి ఇంకా మేనిఫెస్టో నే లేదు. కాంగ్రెస్ మేనిఫెస్టో ని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తోంది. బీజేపీవి అన్ని లంగా మాటలని అన్నారు. బిజేపీ కుట్రలన్ని తేట తెల్లమ్ చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. విభజన చట్టంలో పొందు పరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గుజరాత్ తీసుకెళ్లి పోతే. బీజేపీ నాయకులు ఒక్కరు మాట్లాడలేదు. ఎయిమ్స్ లో750 పడకలు ఉండాలి, కానీ 135 మాత్రమే ఉన్నవి. బీజేపీ తెలంగాణకు ఏమి చేశారని ప్రజలు ఓట్లు వెయ్యాలి. మోడీ మూడు నల్ల చట్టాలు తెచ్చి 750 మంది రైతులకు చావుకు కారణమైందని అన్నారు. 180 ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ కట్టింది.



## మృతుడి పార్థివ దేహానికి పూల మాలవేసినివాళులర్పించిన లింగాల అశోక్ గౌడ్

అడ్డగూడూర్ /ప్రజాకలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండల పరిధిలోని ఆజింపేట గ్రామానికి చెందిన లింగాల యల్లేష్ గౌడ్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అడ్డగుడూర్ బీఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్ . వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మగాని ప్రవళిక మల్లేష్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కన్నెబోయిన ఎలందర్ యాదవ్, మాజీ వార్డ్ మెంబెర్ లింగాల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామశాఖ ఎస్సీసెల్ అధ్యక్షులు ఇటికాల అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగాల భూషాలు, ఇటికాల పరుశరాములు, దినేష్, లింగాల మధు గౌడ్, కుమార్ గౌడ్,సత్యనారాయణ, వెంకన్న, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నేడు మత్స్యాద్రిపై శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కల్యాణం

వలిగొండ ఏప్రిల్ 14 ప్రజాకలం: మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కొండపై కొలువైన శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలల్లో భాగంగా నిర్వహించే స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకను నేటి ఉదయం 11.15 నిమిషములకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో మోహన్ బాబు శనివారం తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాలల్లో భాగంగా శనివారం గవ్యాంత పూజలు,మహాన్యాసము, పంచామృతాలు, సుంగధ ద్రవ్యములతో స్వామి వారికి అభిషేకం, త్రిశూల పూజ, నవగ్రహ హోమం తదితర కార్యక్రమాలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం అన్నదాన నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరూర్నగర్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం)

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో సరూర్నగర్ డివిజన్ ఎలక్షన్ ఇన్చార్జిగా నియమితులైన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సరూర్నగర్లో ముఖ్య కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల ఎజెండా గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శంకర్ యాదవ్, యువజన నాయకుడు నల్లంకి ధనరాజ్ గౌడ్ ,బండి మధుసూదన్ రావు, బీరాబాల కిషన్, శివ , గుల్షన్ ,ఇమ్రాన్ , నర్సింగ్ రావు, పులి, సుధాకర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్, చిన్న, భాస్కర్ రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ నక్క గంగాధర్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు నక్క గంగాధర్ శనివారం మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేటలో హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక



సొసైటీ కార్యాలయం ముందు గల హనుమాన్ మందిరంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలదారులైన స్వాములకు భిక్షను వడ్డించారు. ఈ సందర్భంగా తమకు బిక్ష ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ దంపతులకు హనుమాన్ స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ స్వామి వారి ప్రతిష్టాపన

వాజేడు ఏప్రిల్ 13 (ప్రజా కలం ప్రతినిధి ) మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో శ్రీ కోదండ రామాలయ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాలు మూడు రోజులపాటు వేద పండితులు గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరిపించారు. చుట్టుపక్కన గ్రామాలలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మహోత్సవంలో చివరిరోజైనా శనివారం నాడు ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు సుప్రభాత బేరి సుప్రభాత ఉపనిషత్ పారాయణములు యాగశాల యధావిధి పూజలు 6 గంటల నుండి పీఠా సంస్కారములు వాస్తు పూజ వాస్తు హోమములు 8.31 నిమిషములకు సుముహూర్తమున ధ్వజస్తంభ ప్రతిష్ట అనంతరం విగ్రహ ప్రతిష్టలు చేశారు. 12 గంటలకు మహా నైవేద్యం మంత్రపుష్ప మంగళ నీరాజనములు మహా ఆశీర్వచన ఇచ్చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై గొర్ల రమేష్ దంపతులు పాల్గొని ప్రారంభించారు. చుట్టుపక్కల నుండి అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గుడి ప్రారంభించినప్పటి నుండి పూర్తయ్యే వరకు సహకరించిన వారిని వేద పండితులు గ్రామస్తులు సన్మానించారు.



## పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను

# గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా

- పార్టీ కార్యకర్తలే నా బలం.. బలగం...
- నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.128 కోట్లు నిధులు తెచ్చా
- తాగునీటి సమస్య పరిష్కారానికి 248 బోర్లు తవ్వించా
- బీఆర్ఎస్, బిజెపిల అవినీతి, అసమర్థ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి :

పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలే నా బలం, బలగం అని వారికి ఎలాంటి ఆపద వచ్చిన తాను ముందుండి పరిష్కరిస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రూ. 128 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా 248 బోర్లను తవ్వించానని తెలిపారు. బీఆర్ఎస్, బిజెపిల అవినీతి అసమర్థ పాలనను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. రానున్న 24 రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ జెండా రానున్న 30 సంవత్సరాలు ఎల్లారెడ్డి గడ్డపై ఎగిరేలా కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారానే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఐదుగురు సభ్యులతో కూడిన ఇందిరమ్మ కమిటీలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తామన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా తమకు ప్రాధాన్యం లేదని అలగకూడదని, అలిగిన వ్యక్తులు ఎప్పుడూ లీడర్ కాలేరన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలు, నాయకులు మాత్రమే తనకు ముఖ్యమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎంపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని పార్టీ నాయకులు కార్యకర్తలు చేత ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు.



గత 10 సంవత్సరాలుగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఆయన అధ్వర్యంలో ఎల్లారెడ్డి మండల, గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అన్న విషయాన్ని ప్రజలలోకి బలంగా తీసుకుని వెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే గత కేసిఆర్ ప్రభుత్వం కూడా అభివృద్ధిని విస్మరించి అవినీతిని కొనసాగించిందన్నారు. ప్రతి గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులతో వ్యక్తిగతంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కాంగ్రెస్ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులకు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఫక్తు రైతు వ్యతిరేకి

- హామీల అమలులో ఘోరంగా విఫలం
- మతం పేరుతో బిజెపి ప్రజల మధ్య చిచ్చు పెడుతోంది
- అసమర్థ కాంగ్రెస్ పాలనను గాలికి వదిలేసింది
- రానున్న ఎంపీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలి
- మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఫక్తు రైతు వ్యతిరేకి అని మాజీ శాసనసభాపతి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. శనివారం స్థానిక మాజీ శాసనసభ్యులు జాజుల సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని వీకేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. టిఆర్ఎస్ హయంలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సాముచిత న్యాయం జరిగిందని రైతం గానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కొమ్ములాటలతో ముందుకు సాగే పరిస్థితి లేదన్నారు ప్రజలు ఇప్పటికైనా గమనించి ప్రజా సమస్యలపై పరిష్కారం దిశగా పనిచేసే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో విద్యుత్తు సాగునీరు సంక్షేమ పథకాలు విషయంలో రాజులేకుండా నిరంతర ప్రయంగా అందించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. ప్రజలు పాలిచ్చే గేదెను వదిలేసి గుడ్డు గేదెకు మేత వేశారని అన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. గత జహీరాబాద్ పాలించిన నాయకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలం చెందిందన్నారు. అమలు చేసిన హామీలలో అరకొక లబ్ధిదారులకు హామీలకు పూర్తి చేయకపోవడం దుర్మార్గమన్నారు తనను జైరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ మాట్లాడుతూ జయ రాబాద్ పార్లమెంట్లో కాంగ్రెస్ బిజెపి లను చిత్తుగా ఓడించాలని అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ను ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. భారత దేశాన్ని నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని అన్ని నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ ధరలను ఆమాంతంగా పెంచడం జరిగిందన్నారు. 100 రోజులు పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీలను కూడా సక్కగా అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గండిపేట్ ప్రధాన రహదారి నిధులు మంజూరైనప్పటికీ కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జనార్దన్ గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సతీష్, వెలుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ నర్సింలు, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలో శనివారం స్నేహ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు, యాజమాన్యానికి ఆయన సూచించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మెల్యే మదన్మోహన్రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఆస్పత్రిలో చిన్నారులకు, పెద్దలకు సంబంధించిన అన్ని రకాల జబ్బులకు చికిత్స చేయడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'జయ హనుమాన జ్ఞాన గుణ సాగర... జయ కపీశ తిహులోక ఉజాగర...

## - భిక్కనూర్ బాల హనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 ప్రజా కలం ప్రతినిధి : జయ హనుమాన జ్ఞాన గుణ సాగర.. జయ కపీశ తిహు లోక ఉజాగర.. రామదూత అతులిత బలధామా.. అంజని పుత్ర పవనసుత నామా. ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో గల బాల హనుమాన్ ఆలయంలో భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు ఆలయంలో హనుమాన్ చాలీసా



పారాయణం చేసి, తర్వాత భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ కామారెడ్డి జిల్లా ప్రముఖ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే భిక్కనూరు గ్రామంలో కూడా రెండవ వారం హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేపట్టామన్నారు. ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగిస్తామన్నారు. హిందువులలో ఐక్యత, భక్తి భావం పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బీజేపీ ఎంపీ అభ్యర్థి

# ఈటెల గెలుపు ఖాయం

### -బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్

శామీర్‌పేట, ఏప్రిల్ 13 (ప్రజా కలం) : మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు, మచ్చలేని మహా నాయకుడు ఈటెల రాజేందర్ అన్న అందరి ఆశీర్వాదంతో మంచి మెజారిటీతో సునాయసంగా గెలువబోతున్నారని తెలిపారు. ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ గాలి వీస్తోందని, ప్రజలంతా బీజేపీకి పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశంకోసం- ధర్మంకోసం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారని అన్నారు. దేశంలో కుల, మత, పేద, ధనిక, లింగ ప్రాంతీయత అనే భేదం లేకుండా ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని చూడాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి రావడానికి 400కు పైచిలుకు ఎంపీ సీట్ల మెజారిటీ అందించేందుకు ప్రజలు సిద్ధంగా పేర్కొన్నారు. మినీ ఇండియాగా పిలవబడే అతి పెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ బరి నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈశ్వర్ గౌడ్ కోరారు.



### ఎంపి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి

## గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

శామీర్ పేట, ఏప్రిల్ 13 (ప్రజా కలం) : సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్ అన్నారు. శనివారం ముడు చింతల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ అధయక్షతన



మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ఆధ్యర్యంలో లక్ష్మాపుర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా కటికెల గోపి, అలాగే గ్రామ వర్కింగ్ ప్రెసడెంట్ గా ఏళ్లగౌని సంతోష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా బందెల యాదగిరి నీ ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి సునీతమహేందర్ రెడ్డి గెలుపు కోసం పాటుపడదామని పిలుపునిచారు. అందరం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, వంగ లక్ష్మా రెడ్డి, మహేందర్ రెడ్డి, కీసరి నర్సింలు, ఉద్దమరీ వెంకటేష్, మర్యాల వీరేశం గుప్త, కటీకెల వైద్యనాథ్, నవీన్ గౌడ్, భూపాల్ రెడ్డి, జెర్రీ పోతుల నర్సింలు, వెంకట రమణ రెడ్డి, బాల్ నర్సింహ, రాజేందరప్రసాద్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణం

### - అమ్మవారి కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే



శామీర్ పేట, ఏప్రిల్ 13(ప్రజా కలం) : శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శామీర్ పేట మండలం ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య పెద్దమ్మతల్లి, పెద్దిరాజుల కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండుగ జరిపారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అమ్మవారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులను చేపట్టారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన నాయకులు



శామీర్ పేట, ఏప్రిల్ 13(ప్రజా కలం) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో నాయకులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన కమటం కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే శామీర్ పేటకు చెందిన, రాష్ట్ర హజ్ యాత్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజీబుద్దిన్ రేవంత్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, ఉద్దమర్రి కి చెందిన విష్ణు గౌడ్ లు ముఖ్యమంత్రిని కలిశారు.



## కాంగ్రెస్ పార్టీతో మోహన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు

### -మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి ఈశ్వర్

మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీతో మోహన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకి ఈశ్వర్ అన్నారు. నిన్న సాయంత్రం సిరిగిరిపురం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కేఎల్ఆర్ వద్దకు వచ్చిన రోజే నేను మోహన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని నేను తీవ్రంగా ఖండించడం జరిగింది. కేఎల్ఆర్ కూడా చేర్చుకోవడానికి నిరాకరించారు. మోహన్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు, దయచేసి ప్రజలను తప్పు త్రోవ పాటించడానికి కొంత మంది నాయకులు మోహన్ రెడ్డి తో ఇలాంటి వ్యాఖ్యలు చేపిస్తున్న రని నా అభిప్రా యం నేను కూడా ఒక బిసి బిడ్డగా మోహన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒక వేళా వారు కాంగ్రెస్ పార్టీ అని భావిస్తే ఇప్పుడే వారిని కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దల అంగీకారంతో సస్పెండ్ చేస్తు న్నాం అని అన్నారు.



### చేవెళ్ల బహిరంగ సభకు తరలి వెళ్లిన ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి పార్టీ ప్రెసిడెంట్ అర్కల కామేష్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం) చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో చేవెళ్ల" బహిరంగ సభకి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లేలగూడ నుండి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ అర్కల కావేశ్ రెడ్డి ,కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాధరి రమేష్,వంటేరు నర్సింహారెడ్డి,సుదర్శన్ రెడ్డి మరియు ప్రజలు భారీ ఎత్తున తరలి వెళ్లారు.



### చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభ

# విజయవంతం

### -మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం) చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని చేవెళ్ల నుండి శ్రీకారం చుట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు అంచనాలకు మించి తరలివచ్చి విజయవంతం చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు,పార్టీ శ్రేణులకు సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు.బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఆయా నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జ్ లకు,ఇతర ప్రజాప్రతినిధులకు ,పార్టీ అధ్యక్షులకు,అనుబంధ సంఘాల నాయకులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు కార్యకర్తలకు, అశేషంగా తరలివచ్చిన అన్ని నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



# రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### -గడ్డం సీతరంజిత్ రెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం) పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా రామకృష్ణ పురం డివిజన్ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని గడ్డం సీతరంజిత్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దుపల్లి మహేందర్, రమేష్ నేత, యాదయ్య, నందిగామ నరసింహ, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజు నాయక్, సురేష్, భాస్కర్ నాయక్, పగడాల శ్రీశైలం,అక్బర్, విజయ్,రఫీ, ప్రేమ్ నాయక్, కిరణ్, హరీ, జాంగిర్,శివ, ఇస్మాయిల్,పింటు, శ్రీకాంత్ రెడ్డి సలీం, శ్రవణ్, శ్రీధర్, శ్రీనాథ్,శ్రీశైలం, లక్ష్మి, రేణుక, సరస్వతి, సుజాత రెడ్డి, శైలజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పని చేయాలి

### బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పాల్గొన్న మండల ఇంచార్జి ఎలమేటి ఆమరెందర్ రెడ్డి జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం) చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పని చేయాలని మండల ఇంచార్జి ఎలమేటి ఆమరెందర్ రెడ్డి,జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.కందుకూరు మండల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ స్థాయి సమావేశం కందుకూరు మండల్ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా కందుకూరు మండల ఇంచార్జి ఎలమేటి ఆమరెందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారీ మేజరిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్, మాజీ గ్రంధాలయ చైర్మన్ కప్పటి పాండురంగ రెడ్డి వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు అహ్మద్ బామ్,మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, వట్నాల ఈశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ అనేగోని పాండు గౌడ్ ,మండల్ కో -ఆర్డినేటర్ మొహ్మద్ అఫ్జల్ బేగ్, సినియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,చిర్ర సాయిలు, సరికొండ జగన్,వీర రెడ్డి,రాంరెడ్డి,భూపాల్ రెడ్డి, పాండురంగ రెడ్డి, వరికుప్పల బాబు, కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి కత్తుల వెంకటేష్ ,నీలం వెంకటేష్, నేచ్య నాయక్, బాలకృష్ణ,శంకర్ నాయక్, వసంత్, సంజీవరెడ్డి,బాలకృష్ణ, సరికొండ చిన్న జగన్,ఎండి రహీమ్, దస్తగిరి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుసనగారి స్వామి

## కేఎల్ఆర్ తో మహేశ్వరంలో పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ బలం



మహేశ్వరం, ఏప్రిల్ 13, (ప్రజా కలం) మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల బూత్ స్థాయి సమావేశంలో రావిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుసనగారి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కేఎల్ఆర్ తో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పెరుగుతుందని కేరళతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం వచ్చిందని స్వామి అన్నారు.

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలిపించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోధ జైపాల్ రెడ్డి, కొట్టగల రంజిత్ కుమార్, ఫోటోల అర్జున్, దర్శన్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోనుమోని బాలరాజ్, నారాయణ్ రెడ్డి,బాటరాజు, లింగం శ్రీను,బుసన్నగారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లే బహిరంగ సభకు తరలి వెళ్లిన

### చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు తాళ్ళ శ్రీనివాస్

శంషాబాద్ - ఏప్రిల్ 13, (ప్రజా కలం) రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామం నుంచి చేవెళ్ల బహిరంగ సభకు చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ళ శ్రీనివాస్, తాళ్ల నరేష్, బక్క అశోక్, తాళ్ళ కృష్ణంరాజు, బక్క సుధాకర్, చాకలి వినయ్ చౌదర్ గూడ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు చేవెళ్ల కు తరలి వెళ్లారు.






Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com